వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 03, సెప్టెంబర్ 2022 16 పేజీలు

## ఏసీబీకి చిక్కిన భూపాలపల్లి ఎస్ఐ నరేష్



భూపాలపల్లి, సెప్టెంబర్02, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం జరిగిన ఏసీబీ దాడి కలకలం సృష్టించింది. భూపాలపల్లి ప్రాంతంలో గతంలో ఇతర డిపార్ట్‌మెంట్‌లకు చెందిన వారు ఏసీబీ దాడిలో దొరికిపోగా తాజాగా శుక్రవారం మాత్రం పట్టణంకు చెందిన ఎస్ఐ నరేష్ చిక్కటం కలకలం రేపింది. భూపాలపల్లి పట్టణంలో ఏసీబీ దాడిలో

2లో...

# వామ్మో.. ఇసుక లారీలు

నిత్యం ఇసుక లారీలతో గాల్లో కలుస్తున్న ప్రాణాలు
ఇసుక లారీలతో రోడ్లు దెబ్బతిన్నా పట్టింపు లేని వైనం
నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
లీడర్‌లు వస్తేనే రోడ్లకు మరమ్మతులా..
చిన్న జిల్లాలైనా అధికారుల్లో నిర్లక్ష్యమే

**ప్రాణాలు పోతున్నా అధికారులు పట్టించుకోరా..**



మంగపేట, ప్రభాతవార్త
మంగపేట మండలంలో ఇసుక లారీలతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లైనా లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతలమయమయ్యాయి. గత 10రోజుల క్రితం మంగపేట మండలంలోని అబ్బాయిగూడెంకు చెందిన కోరెం రజిని(25) తన 5నెలల బాబును ఎత్తుకుని తాడ్వాయి కాలేజీలో ఉద్యోగానికి తన భర్తతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్ళుతున్న

2 లో..



# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:
జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటుహక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులు, అదనపు కలెక్టర్లు, స్లీప్‌నోడల్ అధికారులు, డిపీఆర్వోలు, ఈ డిస్టిక్ మేనేజ ర్లతో ఆధార్ లింకేజీ, స్వీప్ కార్యాచరణ ప్రణాళిక, 18 సంవత్సరాలు పైబడిన అర్హు లైన ఓటర్ల నమోదు తదితర అంశాలపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికా రి వికాస్‌రాజ్ మాట్లాడుతూ 2004 జన వరి 1నుంచి డిసెంబరు 31 వరకు జన్మించిన పిల్లల వివరాలను, స్థానిక పంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి సేకరించి వారిని నూతన ఓటరుగా నమోదు



2వ పేజీలో...



## ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సీఎం కేసీఆర్

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

16లో...

## నక్సల్స్ సమాచారం ఇస్తే.. లక్షల్లో బహుమతులు

**నక్సల్స్ నేతల ఫొటోలను విడుదల చేసిన ఎస్పి**

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్
నక్సల్స్‌కు అడ్డుకట్ట వెయ్యడం కోసం ముందస్తుగా పోలీసులు అప్రమత్తం కావడమేగాక, ఎవ్వరైనా నక్సల్స్ వస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని అలా ఇచ్చినవారికి లక్షల్లో బహుమతులు ఉంటాయని ఆ మేరకు శుక్రవారం మహబూబాబాద్ జిల్లాఎస్పి శరత్‌చంద్రపవార్ కొత్తగూడ పోలీస్‌స్టేషన్‌లో పోస్టర్‌ను విడుదల చేశారు. సమాచారం పోలీసులకు.. బహుమతి మీకు అనేపోస్టర్ అదేవిదంగా ఈ జిల్లాలో సంచరిస్తున్న నక్సల్స్ నేతలపోటోలు వారిపేర్లతో కూడిన పోస్టర్‌ను సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఎస్పి విడుదల చేసిన పోస్టర్‌లో నక్సలైట్ల వ్యవస్తను నిర్మూలిద్దాం బంగారు భవితను

2 లో..



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



16లో...

# వామ్మో ఇసుక లారీలు

(మొదటి పేజీ తరువాయి..)

క్రమంలో గంపోనిగూడెం దాటిన తర్వాత దొంగలవొర్రె వద్ద ఇటీవలె కురిసిన బారీ వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి గుంటలు పడ్డాయి రోడ్డు దారుణంగా తయారైంది. ఆ రోడ్డు మీదుగా వెళ్ళే క్రమంలో గుంటలో పడిన ద్వీచక్ర వాహనం అదుపుతప్పి క్రింద పడటంతో రజిని తల వెనుక బాగంలో బలంగా దెబ్బ తగలడంతో అక్కడి కక్కడే స్పృహ కోల్పోయింది. చేతిలో ఉన్న బాబును నెమ్మదిగా వదలడంతో ఆబాబుకి ప్రాణాపాయం నుండి బయటపడగా. భర్త మొగిలికి స్వల్ప గాయాలు అయ్యాయి వెంటనే ఆమెను వరంగల్ హాస్పిటల్‌కు తరలించారు. గత 10రోజులుగా ఆమె కోమాలోనే ఉండి మృత్యువుతో పోరాడి చివరకు గురువారం అర్ధరాత్రి మృతి చెందిందని బంధువులు తెలిపారు. గత 2సంవత్సరాల క్రితం మొగిలితో వివాహం జరిగింది. భర్త వ్యవసాయం చేసుకుంటున్నాడు. భార్యా ఉన్నత చదువులు చదవడంతో ఆమె తాడ్వాయి కాలేజీలో ప్రైవేట్ లెక్చరర్‌గా పని చేస్తుంది. అయితే తాడ్వాయిలోనే ఇళ్ళు అద్దెకు తీసుకుని ఉంటుంది. ఆదివారం సెలవు కావడంతో ఇంటికి వచ్చి సోమవారం తాడ్వాయి కాలేజికి వెళ్ళుతున్న క్రమంలో కమలాపురం శివారు బ్రిడ్జి వద్ద ఈప్రమాదం జరిగింది. మంగపేట మండలంలో ఇసుక మాఫియా పెచ్చిరెల్లి పోతుంది. వారి ఆగడాలకు అమాయక ప్రజలు బలవుతున్నా అటు అధికారులకు, ఇటు ప్రజా ప్రతినిధులకు భాధ్యత లేకుండా పోయింది. ప్రజల ప్రాణం కన్నా ఇసుక మాఫియానే ముఖ్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. నాయకులు ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి వెళ్ళుతున్న క్రమంలొ అక్కడ ఆగి వారి వాహనంలో బాదితులను తరలిస్తూ ఫొటోలకు ఫోజులిస్తున్నారే తప్ప తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎవరైనా డిమాండ్ చేసిన సందర్భం ఉందా అంటే మచ్చుకైనా కన్పించదు. ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందితే మృత దేహం ఎవరిదో తెలియని పరిస్థితి. నిత్యం పినపాక మండలం జానంపేట, చుంచుపల్లి ఇసుక క్వారీల నుండి వందలాధిగా ఇసుక లారీలు రైతులు భోగీలులా రోడ్ల మీద నుండి వెళ్ళుతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలతో వారికి పట్టింపు ఉండదు అవసరమైతే ఎదరుగా వచ్చే వాహనాలను సైతం తొక్కించుకుని పోయే అనుమతులు ప్రభుత్వం ఇచ్చినట్లుగా లారీ డ్రైవర్లు వ్యవహరిస్తున్నారు. ఒక వారంలో రోజుల్లో కనీసం ఇద్దరు ఇసుక లారీలను ఢీకొని, ఇసుక లారీల వల్ల దెబ్బ తిన్న రోడ్లుదయనీయంగా మారినాయి ఆగుంటల్లో పడి అనేక మంది అమాయక ప్రజలు మృత్యువాత పడుతున్నారు. ఈఇసుక లారీల వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుందే కానీ ప్రమాధాల్లో చనిపోయి కుటుంబాలు రోడ్డున పడుతుంటే వారి కుటుంబాలు దిక్కులేని వారిలా మారుతున్నారు. మంగపేట మండలంలోని దోమెడ చెక్ పోస్టు నుండి ఏటూర్‌నాగారం, తాడ్వాయి, పస్ర, ములుగు, వరంగల్ వరకు ఓవర్ లోడ్‌తో వెళ్ళుతున్న ఇసుక లారీల వల్ల మంచిగా ఉన్న రోడ్లు నేడు రక్తంతో తడుస్తున్నాయి. నిత్యం ఈరోడ్డు మీద ఏదో ప్రమాదంలో ప్రజలు మృతి చెందుతూనే ఉన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈరోడ్డు మీదుగానే వెళ్ళుతుంటారు. ఈ ప్రమాదాలను చూస్తూ, దాటుకుంటూ వెళ్ళుతుంటారు గాని ప్రమాదాలు జరుగుతున్న ఇసుక లారీలపై ఎలాంటి చర్యలు తీసుకోరు. ఎందుకంటే బడాబాబులు, బడా రాజకీయ నాయకులు ఇసుక కాంట్రాక్టర్‌లు కావడంతోనే వారి అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఇసుక మాఫీయాను నడిపిస్తుంటారు అధికారులు కూడా వారికి సలాం చేయాల్సిందే. ఈవిధంగా రోడ్లు ధారుణంగా ఉంటే అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తుంటే ఈసమస్యను ఎవరు పట్టించు కుంటారు. బాదితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆంధోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించి, ఇసుక లారీల వేగాన్ని తగ్గించేలా చూడాలని మండల ప్రజలు, బాదిత కుటుంబాలు అధికారులను, ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

చేయడంతోపాటు గత సంవత్సర కాలంలో మరణించిన వారి వివరాలను కూడా సేకరించాలని సూచించారు. పంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి వచ్చిన జాబితాను బూత్‌స్థాయి అధికారుల పరిధి నిర్దేశించి బాధ్యతలు అప్పగించాలని, నూతన ఓటరు నమోదు, మరణించిన వారిని తొలగించే ప్రక్రియ చేపట్టాలని ఆయన ఆదేశించారు. సెప్టెంబరు 5నుంచి 9వరకు జిల్లాలో ఉన్న స్వశక్తి మహిళా సంఘాలతో బూత్‌లెవల్ స్థాయి అధికారులతో ఆధార్ లింకేజీ మొదలగు అంశాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సెప్టెంబరు 11నుంచి 16వరకు పీడీ డీఆర్‌డీవో, డీఆర్‌డీఏ, బూత్‌లెవల్ అధికారులతో ఇంటింటి సర్వే నిర్వహించి జిల్లాలో ఉన్న గర్భవతులు, బాలింతలను ఓటరు జాబితాలో నమోదు చేయడంపై శ్రద్ధ వహించాలని, ఇందుకు అంగన్‌వాడీ టీచర్లను సహాయకులుగా వినియోగించుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న కళాశాలల నుంచి విద్యార్థుల్లో అంబాసిడర్‌లను ఏర్పాటుచేసి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో చదువుతన్న 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. సెప్టెంబరు 19నుంచి 24వరకు జిల్లాలో ఉన్న ప్రాథమిక, ఏరియా ఆస్పత్రులలో ఓటరునమోదు ఆధార్ లింకేజీపై కార్యక్రమాలను చేపట్టాలని, జిల్లాలో ఉన్న వ్యాపారులతో చర్చించి వారి సంస్థలలో పనిచేస్తున్న వారందరికి ఓటుహక్కు కల్పించాలని సూచించారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల జాబితా సదరం క్యాంపు నుంచిసేకరించి వారి వివరాలను ఓటరు జాబితాలో నమోదు చేయాలని, ఓటరు ప్రాముఖ్యత వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ శివలింగయ్య అధికారులతో మాట్లాడుతూ స్వశక్తి మహిళా సంఘాలతో సమావేశాలను ప్రతీ నెలకు ఒకసారి ప్రణాళికాబద్ధంగా నిర్వహించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఆధార్ లింకేజీ ప్రక్రియను వేగవంతం చేయాలని, గరుడ యాప్ ద్వారా ఆధార్ లింకేజ్ వివరాలను నమోదు చేయాలన్నారు. జిల్లాలోని గ్రామాలలో వీఆర్వోలు, బీఎల్‌వోలుగా వ్యవహరించారని, ప్రస్తుతం వీఆర్‌ఓలను ఇతర శాఖలకు కేటాయించినందున వారి స్థానంలో పంచాయతీ సెక్రటరీలను బీఎల్‌ఓలుగా నియమించాలని, వీఆర్‌ఏలు లేనిచోట అదే గ్రామపంచాయతీకి చెందిన పంచాయతీ సెక్రటరీలను ఇన్‌చార్జీలుగా నియమించాలని అధికారులను ఆదేశించారు. మండలం,గ్రామస్థాయిలో సమావేశాలను నిర్వహించి ఆధార్ లింకేజీ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జిల్లా అధికారులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన భూపాలపల్లి ఎస్‌ఐ నరేష్

(మొదటి పేజీ తరువాయి..)

పోలీస్ శాఖకు చెందిన అధికారి పట్టుబడటం పట్ల సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. భూపాలపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్‌ఐ ఐ నరేష్ మహాదేవ్‌పూర్‌కు చెందిన ఉదయ్‌కుమార్ అనే వ్యక్తి నుండి రూ. 25 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టు పడటం చర్చనీయంశంగా మారింది. మహాదేవ్‌పూర్‌కు చెందిన ఉదయ్‌కుమార్ ఒక పంచాయతి విషయంలో ఎస్‌ఐ నరేష్‌ను సంప్రదించి సహాయం చేయాలని కోరగా రూ. 75 వేలు అందుకు ప్రతిపలంగా ఇవ్వాలని కోరగా తప్పని పరిస్థితుల్లో ఇందుకు అంగీకారం తెలిపారు. ఈ విషయం ఏసీబిఅధికారులకు ఉదయ్‌కుమార్ పిర్యాదు చేశాడు. దీంతో తొలి విడతగా శుక్రవారం రూ. 25 వేలను ఎస్‌ఐ నరేష్‌కు అందజేసిన అనంతరం మాటు వేసిన ఏసీబీ డీఎస్పీ హరికుమార్ ఆద్వర్యంలో అధికారులు పట్టుకున్నారు. సుమారు నాలుగు గంటల పాటు విచారణ జరిపిన అనంతరం అదుపులోకి తీసుకున్నారు. కేసు విచారణ జరుగుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ హరికుమార్ వెల్లడించారు. ఇదిలా ఉండగా భూపాలపల్లిలో గతంలో రెవిన్యూ శాఖకు చెందిన అధికారులు, ఉద్యోగులు పట్టుబడగా అటవీ, సింగరేణికి చెందిన వారు పట్టుబడ్డారు. అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాంమోహన్, సెక్షన్ ఆఫీసర్ మాదవరెడ్డి, రెవిన్యూ శాఖకు చెందిన విఆర్‌ఓ మొగిలి, జాకీర్‌హుస్సేన్, ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తహసీల్దార్ చక్రధర్‌లతో పాటు సింగరేణికి చెందిన మరో సివిల్ అధికారి ఏసీబీకి పట్టుబడిన వారిలో ఉన్నారు. కాగా శుక్రవారం జరిగిన సంఘటనలో గతంలో ఎటువంటి ఆరోపణలు లేని ఎస్‌ఐ నరేష్ చిక్కటం చర్చనీయాంశంగా మారింది.

# నక్సల్స్ సమాచారం ఇస్తే లక్షల్లో బహుమతులు

(మొదటి పేజీ తరువాయి..)

నిర్మాద్దాం , ఏజెన్సీప్రాంతంలో నివసించే ప్రజలఅబివృద్ధికి డ్డుకట్టవేస్తున్న మావోలను రానియవద్దని , ఎవ్వరైనా మావోలకు సహకరిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రదానంగా బాడే చోక్కారావుయలియాస్ దామోదర్ , కంకణాలరాజిరెడ్డి యలియాస్ వెంటకటేష్, కుర్సుం మంగూ యలియాస్‌భద్రు, ముచ్చుకిఊంగల్ యలియాస్ రఘు,కవాసిగంగా యలియాస్ మహేష్,ముస్వికి లకు చెందిన వారి పోటోలతో కూడిన పోస్టర్‌ను విడుదలతో పాటు వీళ్లఅచూకికి సంబందించిన సమాచారం ఇచ్చిన వారివివరాలు గోప్యంగానే ఉంచుతామని అదేవిదంగా సమాచారం ఇచ్చినవారికి లక్షల్లోనే బహుమతులు, రివార్డుకూడా ఇస్తామని ఎస్పి శరత్ చంద్రపవార్ తెలిపారు. ఈ పోస్టర్లలోనే 5లక్షలనుండి 20లక్షలవరకు బహుమతులు ఇస్తామని ప్రకటించారు.నక్సల్స్‌కు ఎవ్వరూ సహకరించవద్దని ప్రస్తుంత ప్రశాంతంగా ఉన్నగ్రామాల్లోకి రానివ్వద్దని ఎవ్వరైనా వస్తే వెంటనే సమాచారం ఇవ్వాని ప్రజలను ఎస్పి కోరారు.ఈపోస్టర్ విడుదల కార్యక్రమంలో ఎస్పితో పాటు ఇద్దరు ఎస్‌ఐలు సిఐ ఉన్నాడు.



# బిజెపి మత విద్వేషాలతో రాజకీయం చేస్తుంది

## రిజర్వేషన్లను కుల్లగొట్టేలా బిజెపి ప్రయత్నం

## ప్రజా సంక్షేమ పథకాలు కేంద్రానికి గిట్టదు...

## -ఎమ్మెల్యే ఆరూరి రమేష్

## 40లక్షల పలు అభివృద్ధి పనుల ప్రారంభం

ఐనవోలు,సెప్టెంబర్02,ప్రభాతవార్త

బిజెపి మత విద్వేషాలతో రెచ్చగొడుతూ రాజకీయం చేస్తుందని వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ విమర్శించారు.శుక్రవారం మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో 35లక్షలతో సీసీ రోడ్లు,5లక్షల యాదవ కమ్యూనిటీ హాల్ భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై ప్రారంభించి అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గ రథాన్ని ప్రారంభించారు.అనంతరం స్తానిక ఎంపీటీసీ కడ్దూరి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక కేంద్రానికి కళ్లమండుతున్నాయన్నారు.ఎస్సీ,ఎస్టీ,బిసిలకు కల్పించిన రిజర్వేషన్లను కుల్లగొట్టేలా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వానికి గిట్టక రద్దు చేసేలా చూస్తుందన్నారు.గత పాలనలో ఒక వ్యక్తికి 4కిలోల బియ్యం అందించి గొప్పలు చెప్పుకున్నారని నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం 6కిలోల బియ య్యం అందించడం జరుగుతుందని గుర్తు చేశారు.అనంతరం 103మంది లబ్దిదారులకు కొత్త ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.పెన్షన్ లబ్దిదారులతో కలిసి ఎమ్మెల్యే,ఎంపీపీ సహపక్తి భోజనంచేశారు.గ్రామంలో గ్రంథాలయం ఏరా ్పటు చేయాలని గ్రామస్తుల కోరిక మేరకు పాత గ్రామ పంచాయితీ స్దానంలో గ్రంథాలయం నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు...ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావుఅర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షను ్ల వస్తాయని ఎవరు ఆందోళన చెందవద్దని ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు.అదే విధంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 44మంది లబ్దిదారులకు రూ.44.5లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులతో పాటు 24మంది బాధితులకు రూ.9.2లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.అనంతరం విఆర్ఏలు ఎమ్మెల్యేను కలిసి తమ డిమాండ్లతోకూడిన మెమోరండం అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, తహశీల్దార్ రాజేష్,ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో రఘుపతిరెడ్డి,రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్,మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలి, యాదవ సంఘం అధ్యక్షులు రాజారపు కుమారస్వామి, ఎంపీటీసీ సోమేశ్వర్‌రావు,మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు శంకర్‌రెడ్డి,బుర్ర రాజశేఖర్‌గౌడ్,నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దె పాక రవీందర్,మల్లన్న ఆలయమాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య,ఆత్మ డైరెక్టర్ పొన్నాల రాజు, మాజీ సర్పంచ్ ఆడేపు దయాకర్,మాజీ ఉపసర్పంచ్ కొట్టం రాజు, మాజీ ఎంపీటీసీ పెండ్లి కావ్య తిరుపతి,నాయకులు కొమురయ్య, సురేష్, సదానందం , దేవికారెడ్డి, అరుణ్ , సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మసాగర్‌లో వైఎస్సార్ వర్ధంతి

ధర్మసాగర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ ధర్మసాగర్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలకు పండ్లు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు టేకుమట్ల విష్ణు ధర్మసాగర్ గ్రామశాఖ అధ్యక్షులు రావుల అనిల్ రెడ్డి, నంగునూరు రాజు, కొలిపాక అనిల్, చల్ల దేవేందర్ రెడ్డి, చింతల రాజు, కొట్టే అనిల్, కనుకుంట్ల కృష్ణ, మేకల నగేష్ యాదవ్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై బోల్తా కొట్టిన కారు

## బాలికతో సహా ఆరుగురికి గాయాలు... బాధితులను కాపాడిన స్థానికులు



గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

వేగంగా వెళుతున్న కారు ప్రమాదవశాత్తు రోడ్డుకిందకు దూసుకుపోయి కాలువలోకి బోల్తా కొట్టిన సంఘటన మండలంలోని జగన్నాయకులగూడెం క్రాస్‌రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాద సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒక బాలికతో సహా ఆరుగురికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన చోటుకు సమీపంలోనే సమ్మక్క, సారక్క జాతర గద్దెలు ఉండగా ఆ ప్రాంతంలో ఉన్న వారు కారు బోల్తా కొట్టిన దృశ్యాన్ని చూసి అక్కడికి పరుగెత్తుకొని వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. ఈలోగా ఆ మార్గంలో వెళుతున్న వాహనదారులు కూడా వీరికి తోడుగా నిలిచారు. పెద్ద ప్రమాదమే అయినప్పటికీ కారులో ప్రయాణిస్తున్న వారు ప్రాణాలతో బయటపడడంతో అందరు ఊపిరి పీల్చుకున్న ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లా కుల్లూరుకు చెందిన వ్యక్తులు నర్సంపేటలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని అదేరోజు మధ్యాహ్నం కారులో గుంటూరుకు తిరుగుప్రయాణమయ్యారు.

గూడూరు దాటిన తర్వాత దామరవంచ మెగాపార్కు, సమ్మక్క జాతర స్థలం వద్ద వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి కుడివైపు రోడ్డుకిందికి దూసుకుపోయి పక్కనే ఉన్న కాలువలో ఫల్టీ కొట్టింది. ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు, ఒక బాలిక ఈ కారులో ప్రయాణిస్తున్నట్లు చెపుతుండగా ప్రమాద సంఘటనలో అందరికీ గాయాలయ్యాయి. కారులో నుండి వారిని బయటకు తీయగా వరంగల్ వైపు వెళుతున్న ఓ కారులో వారిని తొలుత గూడూరు ఆసుప త్రికి ఆ తర్వాత నర్సంపేటకు తరలించారు. అక్కడ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వీరికి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.

# పురుగులమందు తాగిన వ్యక్తి మృతి

## తల్లి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు

## వివాహేతర సంబంధమే కారణం

## అధికారపార్టీ నాయకుడి నిర్వాకం

గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

పురుగులమందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన గిరిజన యువకుడు గుగులోతు బాలు (30) శుక్రవారం మృతి చెందాడు. ఏడాది కాలంగా తన భార్య కాపురానికి రాకుండా పుట్టింట్లోనే ఉంటూ అక్కడ ఓ నాయకుడితో వివాహేతర సంబంధం నెరుపుతున్నందున విసిగి వేసారిపోయిన తాను పురుగులమందు తాగినట్లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలు మాట్లాడిన మాటలను వీడియో రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్టు చేసిన క్రమంలో ఈ వ్యవహారం మండలంలో చర్చనియాంశంగా మారిన విశయం తెలిసిందే. కాగా చికిత్స పొందుతున్న బాలు మృత్యువుతో పోరాడి శు క్రవారం తుదిశ్వాస విడిచాడు. అతని మృతదేహానికి మహబూబాబాద్‌లో పోస్టుమార్టం నిర్వహించిన పోలీసులు మృతదేహాన్ని శుక్రవారం రాత్రి ఊట్లకు తరలించారు.

### ముగ్గురిపై కేసు నమోదు...

ఊట్ల గ్రామానికి చెందిన బాలు ఆత్మహత్యకు కారకులుగా భావిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు. మృతుడి తల్లి గుగులోతు తార ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొనుగోడుకు చెందిన బాదావత్ సోము, అతని కారు డ్రైవర్ దేవేందర్, మృతుడి భార్య వసంతలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని పడమటితండాకు చెందిన వసంతను కొన్ని సంవత్సరాల క్రితం బాలు వివాహం చేసుకోగా వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఎనిమిది మాసాల క్రితం వీరిద్దరి మధ్య చోటు చేసుకున్న గొడవ నేపథ్యంలో భార్య వసంత తన కూతురును వెంట తీసకొని పుట్టింటికి వెళ్లిపోయిందని, ఆ తర్వాత పెద్దమనుషుల ముందు పంచాయతి పెట్టించినా కాపురానికి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈలోగా పొనుగోడుకు చెందిన సోము తన భార్యతో వివాహేతర సంబంధం నెరుపుతున్నాడని, ఇందుకు అతని కారు డ్రైవర్ దేవేందర్ సహకరిస్తున్నాడని తెలుసుకున్న బాలు మనస్తాపానికి గురై గతనెల 31 రాత్రి పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని మృతుడి తల్లి తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. మహబూబాబాద్‌లో చికిత్స పొందుతూ అతను శుక్రవారం మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు.

### మద్యం దుకాణంపై దాడికి యత్నం

బాలు ఆత్మహత్యకు కారకుడుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బాదావత్‌సోము భాగస్వామిగా ఉన్న గూడూరులోని మద్యం దుకాణంపై మృతుడి బంధువులు దాడికి యత్నించారు. బాలు మృతి వార్త తెలిసిన వెంటనే మద్యం దుకాణం వద్దకు చేరుకున్న అతని బంధువులు సోము కారు డ్రైవర్ దేవేందర్ కోసం వాకబు చేసి అతను అక్కడ లేదని తెలుసుకొని దుకాణంపైకి రాళ్లు విసిరినట్లు తెలిసింది. ఈ సంఘటనలో కొన్ని మద్యం సిసాలు పగిలినట్లుగా చెపుతుండగా వెంటనే దుకాణాన్ని మూసి వేసారు. ఆ తర్వాత దుకాణం వద్ద పోలీసు కాపలా ఏర్పాటు చేసారు.

# బాదిత కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో బాదిత కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన వజ్జంతి మల్లయ్య గురువారం అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బషీర్, పులురుచేరు సమ్మయ్య, పోలెపెల్లి రమేష్‌లు పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో నాంపెల్లి మల్లయ్య, లక్ష్మణచారి, మాదాసి కుమారస్వామి, శ్రీధర్‌రెడ్డి, సదిరం రాజు, చెరుపల్లి రాజు, తుంటి సూరయ్య, జన్ను రమేష్ తదితరులు ఉన్నారు.



# బదిలీపై వెళ్లుతున్న ఉపాధ్యాయులకు సన్మానం



బచ్చన్నపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

వీఎస్ఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో గత 11సంవత్సరాలుగా పనిచేసి బదిలీపై వెళ్లుతున్న నరసింహులు, విజయలక్ష్మీ ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనసన్మానం నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి మాట్లాడుతూ గత 11సంవత్సరాలుగా పాఠశాలకు తమసేవల నుంచి బదిలీపై వెళ్లుతున్నటువంటి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పినటువంటి వారి సేవలు అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, కట్కూరు కాంప్లెక్స్ హెచ్ఎం ముత్తయ్య, ప్రైమరీస్కూల్ హెచ్ఎం ప్రభాకర్, విద్యాకమిటీ చైర్మన్ అన్వర్, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, రాణాప్రతాప్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతికి కుంకుమ పూజ

బచ్చన్నపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

బచ్చన్నపేట మండలంలోని రెడ్డిస్ట్రీట్ గణపతి మండపంలో కుంకుమపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తిశ్రద్దలతో కుంకుమ పూజను నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కుంకుమార్చనను ప్రతియేటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడిగెల రోషిని, పడిగెల ప్రసన్న, పడిగెల మేఘమాల, పడిగెల జయమ్మ, పాతూరి శ్రీలత, పాతూరి కవిత, పాతూరి అన్నపూర్ణ, నర్రా విజయ, శ్రీజ, రమ్య తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



# ప్రమాదవశాత్తు దుక్కిటెద్దు మృతి

దుగ్గొండి, సెప్టెబర్ 2, ప్రభాతవార్త



ప్రమాధవశాత్తు దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని పోనకల్ గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన గుండెకారి నాగయ్య అనే రైతు తనకున్న వ్యవసాయ భూమిలో పత్తి సాగు చేశాడన్నారు. పత్తిలో దున్నటానికి దుక్కిటెద్దులను తీసుకొని వ్యవసాయ భూమి వద్దకు వెళ్లాడన్నారు దుక్కిటెద్దులతో పత్తిలో దున్నుతున్న క్రమంలో ప్రమాధవశాత్తు వెనుదిరిగి వస్తున్న క్రమంలో అక్కడికక్కడే పడి మృతిచెందిందన్నారు. చుట్టు పక్కల వారు వచ్చేసరికి మృతిచెందారన్నారు. దుక్కిటెద్దు విలువు రూపాయలు 75వేలు అవుతుందన్నారు. ఎద్దు మృతిచెందడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పెద్దపహాడ్‌లో కాపర్‌వైరు

# దొంగలను పట్టుకున్న రైతులు





జనగామ, ప్రభాతవార్త:

జనగామ జిల్లా పెద్దపహాడ్ గ్రామంలో గత మూడునెలల క్రితం నుంచి రైతుల బావివద్ద నుంచి బోరుబావి వైర్లు దొంగతనానికి గురవుతున్నాయి. శుక్రవారం డాంబర మిల్లు వద్ద దొంగలు వైర్‌లను కాలపెడుతుండగా చూసిన రైతులు ఆ దొంగలను పట్టుకుని గ్రామపంచాయతీ వద్దకు తీసుకవెళ్లారు. ఈసందర్భంగా వారిని పోలీసులకు అప్పగించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రైస్‌మిల్లులో నగదు చోరీ



రఘునాథపల్లి, ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని రూపశ్రీ పారాబాయిల్డ్ రైస్‌మిల్లులో గురువారం రాత్రి చోరీ జరిగిందని తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేటకు చెందిన చకిలం రితీష్‌కు చెందిన మండలకేంద్రంలోని రూపశ్రీ ఇండస్ట్రియల్ పారాబాయిల్డ్ రైస్‌మిల్లు యజమానికి స్థానికంగా ఉంటూ రైస్‌మిల్లు నడుపుకుంటున్నారు. ఈక్రమంలో సిబ్బంది జీతాలకోసం తెచ్చిన డెబ్బై వేల రూపాయలు గురువారం రాత్రి లాకర్‌లో పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా వ్యాపారం కోసం అప్పటికే లక్షాముప్పైవేలు డ్రాలో పెట్టి లాక్‌చేసి గురువారం రాత్రి 10.30గంటలకు రోజువారి మాదిరి లాగానే పనులు ముగించుకుని ఇంటికి వెళ్లాడు. తిరిగి శుక్రవారం యజమాని రితీష్ ఉదయం రైస్‌మిల్ వద్దకు వెళ్లగా ఆఫీస్‌లో లాకర్ తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి చూడగా రెండులక్షల రూపాయలు దొంగతనం జరిగినట్లు గురి ్తంచారు. వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

లబ్ధిదారుల మోహాల్లో చిరునవ్వులు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం కేసిఆర్

ఇచ్చిన మాన నిలబెట్టుకున్న సీఎం కేసిఆర్

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెల్లంపల్లి, మల్లక్కపేట గ్రామంలో 57 సంవత్సరాలు దాటిన లబ్ధిదారులకు కొత ఆసరా పెన్షన్ డబ్బులను, పెన్షన్ కార్డులను పంపిణి చేశారు ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి సీఎం కేసిఆర్ సారథ్యంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ పతకాలు అందుతున్నాయని కొనియాడారు. ఈ నేపథ్యంలో గ్రామానికి కొత్తగా మంజూరి అయిన లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను అందజేసినట్లు ఆయనతెలిపారు. గ్రామంలోని వృద్దులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు 2016ల పెన్షన్ ఇవ్వడంతో పాటు వికలాంగులకు రూ.3016ల మేరకు పెన్షన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అని వెల్లడించారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇంకెవరికైనా లబ్ధిదారులకు పెన్షన్ రానట్లయితే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కృష్ణ, శ్రీనివాస్, ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, వైస్‌ఎంపిపి చింతిరెడ్డి మధుసుధన్‌రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన హృదయనేత వైస్‌ఎఆర్ సేవలు మరువలేనివి

వైఎఆర్‌టిపి నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపల్లి మల్లేషంగౌడ్

పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

జనహృదయ నేత వైఎస్‌ఆర్ సేవలు ఎప్పటికి మరువలేనివని వైఎస్‌ఆర్‌టిపి పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపల్లి మల్లేషంగౌడ్ అన్నారు. పరకాల మంలం నాగారం గ్రామంలో వైస్‌ఆర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఆపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర భ్ంగా వైస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వైఎస్‌ఆర్ సంక్షేమ పాలనలో సాధించిన ప్రగతిని కొనియాడారు.వైస్ షర్మిల నేతృత్వంలో తెలంగాణరాష్ట్రంలో తిరిగి వైస్‌ఆర్ సంక్షేమ పాలనను తీసుకొచ్చేందుకు పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్‌ఆర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలను కొనియాడారు.ఈ రోజు సంక్షేమం అనేది రెండు రాష్ట్రాల్లో జరుగుతుందంటే అది వైఎస్‌ఆర్ ప్రారంభించిన నాటి నుండి అని ఈ రోజు వరకు రియంబర్స్‌మెంట్ ఆరోగ్యశ్రీ, 108 ఇలాంటి ఎన్నో పథకాలు ఎన్ని ప్రభుత్వాలు మారిన వాటిని కదలించలేని పరిస్థితుల్లో ఉన్నారంటే ఆనాటి సంక్షేమం ఎలా ఉండేదో ఆ సంక్షేమానికి ప్రజలు ఎంత వరకు లబ్ధి పొందారో అర్థం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగపురి రమేష్, జలుగూరి రమేష్, చుక్క రవి, కృష్ణవేణి, అఖిల్, సుధాకర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# అమరుల త్యాగం మరువేలనిది

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే జరుపాలి

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి



పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పనకు సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలు మరువలేనివని, వారిని స్మరించుకుంటూ విమోచన దినోత్సవాన్ని జరపాల్సిన ప్రభుత్వం విస్మరించడం దురదృష్టకరమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అమరవీరుల మైదానం, అమరదామంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతరేకంగా పోరాటి అసువులు బాసిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రేమేంందర్‌రెడ్డి మాట్లాడుతూ నిజాం రజాకార్ల వారసత్వ పార్టీల మద్దతు కోసం రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినం జరపడానికి ఖ ్య ం వ డ ం త ం ం ద ని విమర్శించారు. తెలంగాణ ప్రజలు ఒక పార్టీ పరిపాలనను ఎప్పుడు కోరుకోరని, తెలంగాణ అస్థిత్వాన్ని తాకుట్టుపెట్టి పార్టీలకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా జరుపకపోతే రాభోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రాగానే ఉత్సవాలను జరుపుతుందని చెప్పారు. కాంగ్రెస్ పాలనకు టిఆర్‌ఎస్ పరిపాలనకు ఏమి తేడా లేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ అమరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామన్నారు.అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది స్వేచ్ఛ వాయువులు పీల్చిన గొప్పదినం సెప్టెంబర్ 17 అని చెప్పారు. ఎంతో మంది ఉద్యమ కారుల ఫలితంగానే తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. ఇప్పటికి బానిస మనస్థత్వంతోనే తెలంగాణలో పాలన కొనసాగుతుందని ఆరోపించారు. ఎంఐఎంకు బానిసగిరి చేస్తూ విమోచన దినం జరపడం లేదని విమర్శించారు.మోది నాయకత్వంలో భారత్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దేశ ప్రజలకు నీతి నిజాయితితో కూడిన పాలన అందిస్తున్నారని తెలిపారు. రజాకారుల పాలనలో తెలంగాణ విమోచన కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలు చేశారని వారి గుర్తుగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జితేందర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, నాయకులు, డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, దేవుని మేఘనాద్, కౌన్సిలర్లు, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, పుట్ట రవీందర్, ఎర్రం రామన్న, నాగరాజు, గాజుల నిరంజన్, కుక్కల విజయ్, రంజిత్, పాలకుర్తి తిరుపతి, మామిండ్లపల్లి సారంగపాణి, దార్న నారాయణ దాసు, భాస్కరచారి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలి

సీనియర్ జర్నలిస్ట్ రేపాల నర్సింహరాములు



పరకాల,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

పరకాల అమవీరుల ఆశయాలు నెరవేర్చేందుకు వారసులమైన మనమందరం కృషి చేయాలని స్వాతంత్ర్య సమరయోదుల, అమరవీరుల వారసులు పిలుపునిచ్చారు. శుక్రవారం పరకాల అమవీరుల 75వ సంస్మరణ సభ స్థానిక అమరవీరుల స్మారక భవన్‌లో సీనియర్ జర్నలిస్టు రచయిత రేపాల నర్సింహరాములు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ స్మారక సభకు 1947 సెప్టెంబర్ 2 పరకాలలో జరిగిన సామూహిక హత్యకాండలో అసువులు బాసిన అమవీరుల కుమారులు, మనుమలు పాల్గొన్నారు.మొదట అమరవీరుల స్థూపానికి అమరజీవి కటంగూరి నర్సింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి హాజరైన వారసులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మనం ఈ మాత్రం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే మన తాతలు, తండ్రుల త్యాగ ఫలితమే అన్నారు. ఎలాంటి స్వార్థ్యం లేకుండా 1947 సెప్టెంబర్ 2న పరకాల పాత తాలుకాలోని వివిధ గ్రామాలకు చెందిన దేశ భక్తులు అయిన స్వాతంత్ర్య సమరయోదులు త్రివర్ణ పతాకాల ఆవిష్కరణ కొరకు పరకాలకు వచ్చి దేశ భక్తులపై నిజాం పోలీసులు విచక్షణ రహితంగా కాల్పులు జరుపగా ఒకే రోజు 15మంది ఉద్యమకారులు రక్తతర్పణం చేసి ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. రంగాపురం గ్రామంలో గ్రామస్తులందరికి వేప చెట్టుకు బందించి వారి నుండి వర్దెల్లి వీరయ్య, ఆకుతోట మల్లయ్య, రాజ్‌మహ్మద్‌లను కాల్చి చంపిన సంఘటన చరిత్రాత్మకమైనదన్నారు. ఇదే స్ఫూర్తితో ఇక ముందు ప్రతి సంవత్సరం పరకాల అమరవీరుల సంస్మరణ సభలు జరుపుకోవాలని కోరారు. ఈ సంస్మరణ సభలో రేపాల నర్సింహారాములు, జలాలోద్దిన్ వారసుల సంఘం, ఉపాధ్యక్షులు రంజన్‌అలీ, వడ్డెల్లి సంపత్‌రావు, కౌన్సిలర్‌భద్రయ్య,సూరినేని జనార్ధన్‌రావు, ఆముదాలపల్లి అశోక్, గజ్జి ఐలయ్య, అల్లె తిరుపతి, ముదురుకోల సంపత్, పల్లెరు వీరస్వామి, బోజ శ్రీనివాస్‌రెడ్డి, మేడపల్లి విజయ్‌కుమార్, నలుగురి వారసులను ఘనంగా శాలువాతో సన్మానించారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ




రాయపర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

లయన్స్‌క్లబ్ వర్దన్నపేట ఆధ్వర్యంలో రాయపర్తి ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణి చేయడంజరిగింది. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బిల్లా సుభాష్‌రెడ్డి మాటా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మేము ఇచ్చే బ్యాగలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇవే కాకుండా వారికి ఇంకా కావలసిన ఆల్ ఇన్ వన్స్ కూడా ఇస్తామని అన్నరు. ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు రాజిరెడ్డి, కే.లింగమూర్తి, సతీష్, సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలకేంద్రంలో స్థానిక బస్టాండ్ సమీపంలో జనసేన వ్యవస్థాపకుడు పవన్ కళ్యాన్ జన్మదినవేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లెపు అజయ్ గౌడ్ కేక్ కట్ చేసి స్థానిక కార్మెల్ కాన్వెంట్ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేసి వారి ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లెపు అజయ్ గౌడ్,చెల్పూరి వినోద్, రణధీర్, విజయ్ కళ్యాణ్, క ఇషన్, కార్తీక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కోరారు. పరకాల మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 20 అంశాలను ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పట్టణంలో చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో ద్వంసమైన రోడ్లు, డ్రైనేజిలను పునరుద్దరించాలని తీర్మాణించారు. పట్టణంలో అవసరమైన చోట నూతన విద్యుత్ స్థంబాలను డ్రైనేజిలలో పైపులు, ప్రధాన రహదారులకు సైన్ బోర్డులు ఏర్పాటు, వినాయక నిమజ్జన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషు, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాల అలసత్వమే కుటుంబ నియంత్రణ మరణాలు

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ,

గత ఎనిమిది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన స్థంబించి పోయి విద్య వైద్య రంగాలు కునారెల్లిపోయి అధికారులు సంబంధిత మంత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వ దావాఖానాల్లో సరైన వసతులు లేక అనేక మరణాలు సంభవిస్తున్నాయని తెలంగాణ జాక్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫేసర్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. కరోనా మహమ్మరి ఉదంతం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖలో మౌళిక వసతులు లేక డాక్టర్ల నియమకాలు జరగక అధికార వర్గాలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వలన వేలాది మరణాలు జరిగాయని, నిన్నగాక మొన్న ఇబ్రహీంపట్నం మండలం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన కుటుంబ నియంత్రణ క్యాంపు వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యం మూలాన నలుగురు యుక్త వయస్కులైన మహిళలు 22 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వాళ్లు ఆపరేషన్లు వికటించి మరణించడం జరిగింది. ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు,పిల్లలకు గురుకులాల్లో అడ్మిషన్లు ఇస్తే ఆ చంటి పిల్లలు తిరిగి తమ తల్లులను పొందగలుగుతారా? ఈ మరణించిన వారి తల్లిదండ్రుల దుఖం తీర్చగలరా? తల్లులు కోల్పోయిన చంటి పిల్లల దు:ఖం తీరుతుందా ప్రజలు నిత్యము అనుభవిస్తున్నారు. దీనికి జవాబుదారితనం ఏ మాత్రం లేకుండా ప్రజల మరణాలను విలువ లేని మనుష్కులుగా చూస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలే కాకుండా యావత్ భారతదేశం ప్రజలంతా ఈ ప్రభుత్వ దవాఖానాలలో ఇంత దారుణం జరుగుతుంటే రెండు మూడు రోజులు హడావిడి చేసి చేతులు దులుపుకోవడం అలవాటయింది. ఇలాంటి అనేక ఉదంతాల వలన ఆదివాసీ బిడ్డలు, ట్రైబల్బిడ్డలు, మెనుకబడిన కులాల బిడ్డల ఇంకా ఇతర పేద వర్గాలు అనేక కష్టనష్టాలు అవమానాలు భరిస్తుంటే ముఖ్యమంత్రి సంబంధిత మంత్రులు చలించకుండా ఉండడం చాలా విచారకరం. పంజాబ్ బిహార్లలో చనిపోయిన వాల్లకంటే 1200 మంది ఆత్మహత్యలు చేసుకొని లక్షలాది మంది రోడ్లపై పడి గోసపడి తెలంగాణ తెచ్చుకున్న రాష్ట్రంలో మరణాలకు విలువ లేకుండా పోయింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులైన



విద్యార్థులు ప్రభుత్వ హాస్టల్లో చనిపోయిన విద్యార్థులు దుండగుల దాడికి గురి అయిన మరనాలు రాజకీయ హత్యలుగా పెరిగానాయని వివిధ రకాల నేరాల వలన మరణించిన వారి సంఖ్య దేశంలోనే తెలంగాణ ఒకటవ స్థానంలో ఉన్నదని జాతీయ స్థాయి రిపోర్టులు తెలియజేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం అందులో ముఖ్యంగా క్యాబినేట్ మంత్రులు ముఖ్యమంత్రి ఇలాంటి మరనాలు సంభవించ కుండా జాగ్రత్తతో వివరించడానికి అధికారులను ఆదేశించాలని పేదల మరణాలను వారి కుటుంబాలను నిర్లక్ష్యం చేయకూడదని కోరారు.

## శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కే.బిక్షపతి

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:

ఈ నెల 4 నుండి 7 వరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభకు వేలాది తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చే.బిక్షపతి పిలుపునిచ్చారు. హన్మకొండ బాలసుమద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశం మద్దెల ఏల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి మాట్లాడుతూ ఈ నెల4 నుండ 7 వరకు జరిగే రాష్ట్ర మహాసభలకు 33 జిల్లాల నుండి దాదాపు 8 వందలమంది ప్రతినిధులుహాజరవుతున్నారని ఈ మహాసభలకు జాతీయ కార్యదర్శి సీపోఎం రాజా జాతీయ కార్యదర్శులు అతుల్‌కుమార్ అంజన్, డా.కే.నారాయణ, ఎంపి బోనోయ్, విశ్వం, రాష్ట్ర కార్యదర్శి



సీపోఎం చాడవెంకటరెడ్డి,సహాయకార్యదర్శులు పల్లా వెంకట్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావులు హాజరవుతారని మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ఈ మహాసభలను విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, కార్యవర్గ సభ్యులు అదిరి శ్రీనివాస్,ఉట్కూరి రాములు, కర్రీ లక్ష్మణ్, మండ సదాలక్ష్మిలు పాల్గొన్నారు.

# పీజీ పరీక్షల టైం టేబుల్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త:

సెప్టెంబరు నెలలో నిర్వహించు కేయూ పీజీ మొదటిసంవత్సరం (రెండవ సెమిస్టర్) టైంటేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్.జ్యోతి సంయుక్తంగా శుక్రవారం విడుదల చేశారు. మొదటి పేపర్ 13వ తేదీన, రెండవ పేపర్ 15న, మూడవ పేపర్17న, నాల్గవ పేపర్ 20వ తేదీన, ఐదవ పేపర్ 22న, ఆరవ పేపర్ 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరీక్షలు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని పేర్కొన్నారు.

**10నుంచి దూరవిద్య కాంట్రాక్టు తరగతులు...:**

సెప్టెంబరు 10 నుంచి ఎమ్మెస్సీ ఎన్విరాల్ మెంట్ సైన్స్ కాంట్రాక్టు తరగతులు కేయూ దూరవిద్య కేంద్రం అందిస్తున్న ఎమ్మెస్సీ ఎన్విరాల్‌మెంట్ సైన్స్ మొదటి, రెండవ ఏడాది కాంట్రాక్టు తరగతులు సెపె ్టంబపరు పదవ తేదీనుంచి ప్రారంభించనున్నట్లు కేయూ దూరవిద్యకేంరదం డైరెక్టర్ ప్రొ.టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020-21, 2021-22అకాడమిక్ ఇయర్‌లో అడ్మిషన్‌లు తీసుకున్న అభ్యర్థులందరు కాంట్రాక్టు తరగతులకు హాజరుకావాలని కోరారు. సెప్టెంబరు 10,11,18,25, అలాగే అక్టోబరు 2,3,8,9,16,23 తేదీల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు జరుగుతాయని తెలిపారు. కేయూ క్యాంపస్‌లోని జంతుశాస్త్ర విభాగంలో తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఆచార్య టి.శ్రీనివాసరావు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

2022సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుడుగా కాకతీయ యూనివర్శిటీ కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్‌కు చెందిన ఆచార్య టి.శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆచార్య శ్రీనివాసరావు దూరవిద్యకేంద్రం సంచాలకులుగా, ఎస్ఎఫ్‌సీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. గతంలో ఎగ్జామినేషన్ బ్రాంచ్ కాన్ఫిడెన్షియల్ విభాగానికి చెందిన అడిషనల్ కంట్రోలర్‌గా కూడా పనిచేశారు. ఆచార్య శ్రీనివాసరావును దూరవిద్య బోధన బోధనేతర సిబ్బంది కామర్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు అధ్యాపకేతర బృందం అభినందించారు.



## మండలకేంద్రంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

శాయంపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

దివంగత వైఎస్ఆర్ 13వ వర్ధంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలో వైఎస్ఆర్ చిత్రపటానికి వైఎస్ఆర్‌టీపీ మండలశాఖ అధ్యక్షులు మారపల్లిసుధాకర్ పూలమాలవేసి నివాలుళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి పతకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్‌దేనని కొనియాడారు. సమావేశంలో నాయకులు జిన్నప్రతాపసేన రెడ్డి, పెండ్యాల కుమార్, శ్రీను, పత్తిపాక కుమార్, ఐఎన్‌టీయుసీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారపెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.






## బాదితులకు సీఎంఆర్ఎఫ్ పంపిణి చేసిన చీఫ్‌విప్



ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:

ఆరోగ్య తెలంగాణకై ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు అనారోగ్యంతో బాదపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం సహాయనిధి నుండి రెండు లక్షలయాభైవేల రూపాయల విలువ గల ఎల్ఓసిలను ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అందించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు జశ్వంత్, ఖాదిర్ అనారోగ్యంతో బాదపడుతూ స్థానిక నాయకుల ద్వారా చీఫ్ విప్‌ని కలిసి వారి ఆరోగ్య పరిస్థితి ఇబ్బందలను వివరించడంతో తక్షణమేస్పందించిన చీఫ్ విప్ విషయాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయనిధి ద్వారా ఇద్దరు లబ్ధిఆరులకు2లక్షలయాభై వేల రూపాయలను మంజూరి చేశారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి



ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఏడుగుడిసందిటి రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను కాజిపేట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, మాట తప్పని మడమ తిప్పని డేరిండ్ లీడర్ ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజలి, అర్బన్ అధికార ప్రతినిధి గుర్రపపు కోటేశ్వర్, బోయిని కుమార్‌యాదవ్, కాంటేస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్, పీఏసీఎస్ డైరెక్టర్ మేరుగు రాజయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరబోయిన రమేష్, సుంచు సుధాకర్, దడబోయిన వీరస్వామి, రాజిరెడ్డి, కాసర్ల నాగేష్, సత్యవరం మధూకర్, విద్యాసాగర్, బిల్ల రవి, బైరి లింగం, శేఖర్, మహిళా నాయకురాలు మద్దెల శోభారాణి, బొంద్యల్ చిన్న నర్సింగ్, ఇంతియాజ్, రాజు, శ్రీణు, అశోక్, చింటు, రవీంద్రచారి, జావిద్, డా. శ్రీనుదాస్, రవి, రాజ్‌కుమార్, మధు, విజయ, జగన్నాథం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్‌ని కలిసిన నాయకులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఆరె కులానికి సంబంధించిన ఓబీసీ సమస్య కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నందున బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్య సభ్యుడు డా.లక్ష్మణ్‌ని శుక్రవారం తన నివాసంలో కలిసి ఓబీసీ సమస్యలను వివరించారు.పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో ఈ సమస్య పరిష్కారంతో తాను కృషి చేస్తానని కేంద్ర వెనుకబడిన తరగతుల కార్యాలయంలో ఉన్న ఫైల్‌ను కేంద్ర కేబినేట్‌లో పెట్టించి పార్లమెంట్‌లో బిల్లు పెట్టించే విధంగా ప్రయత్నం చేస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీతో పాటు ఇటుకాల సోమాజీ, కంతాల సత్యనారాయణ, ఏ.మహేందర్,దుక్కిడి నాగేశ్వర్‌రావు, రాజు, రవి, పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## రాష్ట్రంపై కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలి

### పెన్షన్ పత్రాల పంపిణిలో ఎమ్మెల్యే పెద్ది

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నూతనంగా మంజూరి అయిన ఆసరా పెన్షన్‌ల కార్డుల పంపిణి కార్యక్రమం మండలంలో శుక్రవారం చేపట్టారు. ఉప్పరపల్లి, కోనాపురం, లింగాపురం, బోజర్వు, పాపయ్యపేట, తిమ్మరాయినిపహాడ్, ఖాదర్‌పేట ఉమ్మడి గ్రామపంచాయతీల పరిధిలో సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పంపిణికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ గత కొంత కాలంగా కేంద్ర ప్రభుత్వం కావాలనే రాష్ట్రంపై మొండి వైఖరి అవలంభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలోనే తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజలకు చేరువగా ఉంటుందన్నారు. అట్టి నమ్మకమే టిఆర్ఎస్ గెలుపుకు నాందన్నారు. ముఖ్యమంత్రి ఎల్లప్పుడు ఇచ్చిన మాటకే కట్టుబడి ఉంటారన్నారు. కాగా వ్యవసాయ బావులకు మీటర్లు భిగించాలని కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెట్టినా దానికి అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యమంత్రి రైతుల పక్షాన్నే ఉండి సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తున్నాడన్నారు. ఆర్థిక ఇబ్బందులు దృష్టా నూతన పెన్షన్లు మంజూరి కావడం ఎంతో గర్వకారణమన్నారు. తమవంతుగా ప్రజలు ముఖ్యమం త్రి రుణపడి ఉంటారన్నారు.

**సమస్యలు వింటూ హామీలు ఇస్తూ....**

కాగా ఆయా గ్రామాల్లో చేపట్టిన సమావేశాల్లో ప్రజాప్రతినిధులు స్థానికులు గ్రామాల అభివృద్ధి కోసం పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అట్టి సమస్యలు విన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరలోనే నిదులు మంజూరి చేసి అభివృద్ధి పనులు చేపడుతారన్నారు. ఎలాంటి విభేదాలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నారు.



**కార్యక్రమానికి ఎంపిపి గౌర్హాజరు....**

కాగా ఇట్టి ఆసరా పెన్షన్‌ల పంపిణి కార్యక్రమానికి స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు బాదావత్ విజేందర్ గైర్హాజరు కావడం చర్చంశనీయంగా మారింది. మండల పరిధిలో చేపట్టే అధికార కార్యక్రమాలన్నింటికి ఎంపిపి అధ్యక్షతన చేపడుతుంటారు. అలాంటిది అధికార పార్టీలో ఉన్న ఎంపిపి ఏ ఒక్క గ్రామానికి రాలేక పోయాడు. ఏకంగా నర్సంపేట శాసన సభ్యులే మండలంలో గ్రామగ్రామాన తిరుగుతున్న ఎంపిపి మాత్రం తన కార్యాలయానికే పరిమితమైనట్లు తెలుస్తుంది. దీనిపై అధికార పార్టీతో పాటు మండలంలో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో అంతర్గత విభేదాలా..? లేదంటే తన స్థాయికి తగిన విలువలు ఇవ్వకపోవడమో అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు హత్యా కేసు జైలుకు వెళ్లగా మరో పక్క ఎంపిపి అసంపూర్తిగా ఉండటం ఇలాంటి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధిష్టానంపై ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తినాయక్, వైస్‌ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, రైతు బందు మండల కన్వీనర్ తిరుపతి, ఎంపిడివో దయాకర్, ఎంపివో ప్రకాష్, మురహరి రవి, చెన్నారెడ్డి,కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు తీరని ద్రోహం చేస్తున్న సీపీఐ,సీపీఎం పార్టీలు




**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ప్రజా ఉద్యమాలకు తీరని ద్రోహాన్ని సిపిఐ, సిపిఎం పార్టీలు చేస్తున్నాయని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి రాజసాహెబ్ అన్నారు. కమ్యూనిస్టులు ఐక్యతకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. బూర్జువా, భూస్వామ్య, దోపిడిపాలక వర్గ పార్టీలకు ఊడిగం చూస్తూ దశాబ్ద కాలంగా వామపక్ష ఉద్యమాలకు తీరని ద్రోహం చేస్తున్న సీపీఐ, సీపీఎంలు ఇకనైనా తమ తీరు మార్చుకోవాలని మునుగోడు ఉప ఎన్నకల్లో అధికార టీఆర్ఎస్ పార్టీకీ మద్దతు ఇవ్వడం సిగ్గు చేటని అన్నారు. కమ్యూనిస్టు ఐక్యత కోసం ఎంసిపి(యూ) తన శక్తికి మంచి కృషి చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను సన్నద్ధం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్వి కొత్తకొండ రాజమౌళి, కోనాపురం మండల కార్యదర్శి కలకట్ల యాదగిరి, కేశెట్టి సదానందం, దామ సాంబయ్య, సంగతి మల్లికార్జున్ పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి

### తాలూకా లీగర్ సర్వీస్ అథారిటి చైర్మన్ శిరీష



**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

రోడ్డుపై వాహనాలను రోడ్డు భద్రత నియమనిబంధనలకు అనుగుణంగా నడపాలని తాలూకా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ (న్యాయమూర్తి) శిరీషా అన్నారు. శుక్రవారం నర్సంపేట కోర్టులో న్యాయ సలహా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాలుకా లీగల్ సర్వీసు అథారిటీ చైర్మన్ శిరీష మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా రూల్స్ పాటించాలని అదేవిధంగా తప్పనిసరిగా లైసెన్స్ ఇన్సురెన్స్,రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా హెల్మెట్ కలిగి ఉండాలని మధ్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ న్యాయమూర్తి సుభాష్, న్యావాదులు,లీగల్ సర్వీస్ అథారిటీ సీఎంవో సుభాష్, అటేండర్ రాము, కోర్టు సిబ్బంది డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**

మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన మునుకుంట్ల లక్ష్మి శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనవాస్‌రెడ్డి మృతురాలి ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

మృతురాలి కుమారుడు నాగరాజు ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నాయకులు నరేష్, రాజేష్, రవివర్మ, వేణు, వినయ్, సాంబయ్య, కట్టయ్య, వెకటేశ్వర్లు, స్వామి, రవి, సుదర్శన్, కుమార్ తదితరులు ఉన్నారు.

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేష్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావులు అన్నారు. శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజేశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ఓర్సు అంజలి- అశోక్, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్,జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మాబాయి, నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, నర్సంపేట పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...**

నెక్కొండ మండల కా ంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని సూరిపల్లి క్రాస్ రోడ్డులో వైఎస్ఆర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సాయికృష్ణ, లావుడ్య తిరుమల్, జాటోతు బిక్షపతి, లావుడ్యనాయక్, మందుల కవిరాజ్, గంట దయాకర్‌రెడ్డి, పోగుల శ్రీనివాస్, కోటగిరి సాంబయ్య, పిట్టల వేణు, గాజుల కృష్ణ, కొంకాల సతీష్, మేకల కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆశయాలను కొనసాగించాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీణవర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచాడన్నారు. ప్రతి పేదవాడిని ఆదుకున్నాడన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు, అజ్మీర జగ్గునాయక్, ఒలిగె నర్సింగరావు, రమేష్, తదితరులు ఉన్నారు.






## ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి హరీష్‌రావులు వెంటనే రాజీనామా చేయాలి

### బీఎస్పీపార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్



**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి హరీష్‌రావులు వెంటనే రాజీనామా చేయాలని బీఎస్పి పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వం ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళల ప్రాణాలు బలి తీసుకున్నందుకు గాను తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావులు వెంటనే రాజీనామా చేయాలని పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి వరంగల్ రోడ్డులోని అమరవీరుల స్థూపం వద్ద పెద్ద ఎత్తున బీఎస్పీ పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ సెక్రటరి మాసాని రమేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు బుర్రి సాగర్, సీనియర్ నాయకులు దనుంజయ్, మహిళానాయకురాలు చిత్రపు పుష్పితలయ, పార్టీ నాయకులు బుర్రి ప్రసన్నకుమార్, శీరంశెట్టి రాజేందర్, దబ్బెట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

**దుగ్గొండి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాచర్ల దేవేందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత మ్రహత్యలు చేసుకుంటున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు రుణమాఫీ చేయడం లేదన్నారు. టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక ఆసుపత్రులు కల్పించే విధంగా చేయాలన్నారు. ఆర్టీసి బస్ చార్జీలు పెంచి సామాన్య మానవుడిపై పెనుభారం మోపుతున్నారన్నారు. గ్రామాల్లోకి ఆర్టీసి బస్సులు రాకపోవడం పల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే బస్సులను పునరుద్దరణ చేసి ప్రజలను ఆదుకోవాలన్నారు.




# భిన్నమైన బిల్ కలెక్టర్

**--- 22 సంవత్సరాలుగా ములుగు గ్రామపంచాయతీలో విధుల నిర్వహణ**

**--- సామాజిక స్ఫూర్తి, అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతం**

**--- విధుల్లో భాగంగా ఆరోగ్యాన్ని సైతం లక్ష్యపెట్టని నిబద్ధత**

**--- త్యాగ నిరతికి నిలువుట్టం నద్దునూరి సుదర్శన్**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

కాల ప్రవాహంలో దేనికి బాధపడకుండా, ఎగిసిపడకుండా నడవడమే జీవిత సత్యమని, మనుషుల మధ్య దూరాలు పెరిగి పోతున్నాయని, మంచి మనసుతో కడుపారా నవ్వలేక పోతున్నామని, మనిషిలాగా బ్రతకలేని తనాన్ని తలుచుకుంటూ మనిషి తత్వం కలిగిన వ్యక్తి కోసం ఎదురుచూసే వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే...ఆయనే ములుగు మేజర్ గ్రామ పంచాయితీలో కాంట్రాక్టు పద్దతిలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నద్దునూరి సుదర్శన్. ములుగు జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ప్రేమ్‌నగర్ అనే చిన్న పల్లెటూరులోని నద్దునూరి సమ్మక్క...సారయ్యలకు ద్వితీయ సంతానంగా జన్మించాడు.సామాజిక పరిణామాలతో విశ్లేషించే విమర్శకుడు, గంభీరమైన గొంతు ఆయనకున్న ప్రత్యేక బలం.దేనికి తొందరపడని తనం, సున్నితమైన విషయాలకు కదిలిపోయే తత్వం,ఉన్నతమైన భావాలతో ఆలోచించే విధానం తనకున్న ప్రత్యేకత.ఎన్ని తరాలు గడిస్తే కొత్త సమాజాన్ని చూస్తామోనని ఈ సమాజం పట్ల తనకు తానే విస్మరించుకుంటాడు. పైకి చూస్తే మామూలుగా కనపడినా ఎదుటి మనిషి పట్ల అంతరాత్మలో ఆధరాభిమానాలు మెండుగా వికసించి ఉంటాయి.జీవితాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకున్న తాత్వికుడిలా నవ్వడం తనలో ఉన్న ఆకర్షణ.తను ఎవరిని పిలిచినా హృదయంతో పెనవేసుకుపోయిన బంధమేదో ఉన్నట్లు ఆయన పిలుపులో స్పష్టంగా కనిపిస్తుంది.ప్రజా ప్రతినిధుల నుంచి వార్డు మెంబర్లు,శానిటేషన్ సిబ్బందితో పాటు అందరితో కలివిడిగా ఉంటూ ఎవరితో ఎట్లా మెలగాలో తెలిసిన వ్యక్తి. అలా అని వ్యక్తిత్వాన్ని తాకట్టుపెట్టి బతికేరకం అసలే కాదు. ఎవరైనా సరే తప్పు చేస్తే ఇది తప్పు అని ముక్కు సూటిగా చెప్పే స్వభావం.అతి తక్కువ వేతనం అయినప్పటికీ అధికారుల అండ ఉన్నా తన వ్యక్తిగత స్వార్ధాలకు వాడుకునే తత్వం కాదు.22 సంవత్సరాలుగా ములుగు ప్రజల సహకారం లేకపోతే నేనేమి చేయలేనని వినమ్రంగా చెపుతూ, వ్యవస్థలోని చెడు గురించి వందసార్లు తిట్టడం కన్న మంచికోసం ఒక అడుగువేయాలని మాత్రమే తనకు తెలుసని,సుదర్శన్ అంటే వ్యక్తిగత స్వార్థం కోసం ఏనాడు తన విలువలను చేజార్చుకోలేదని అతని సన్ని హితుల మాట.ములుగు మేజర్ గ్రామపంచాయితీతో పాటు జిల్లా కేంద్రం కావడంతో స్థానిక చోటా, మోటా నాయకుల జోక్యం ఎక్కువగా ఉండేమాట మనందరకి తెలిసిందే. ఒకరంటే ఒకరికి పడని కారణంగా వాళ్ల కోపాన్నంతా తనమీద తీర్చుకునే సందర్భాలు ఎన్నో ఉన్నప్పటికీ వాటన్నింటిని తన మంచితనంతో ఎదు ర్కొనే ధీరుడని,ఆటుపోట్లను ఎన్నింటినో తట్టుకుని,ఎందరేమన్నా, ఎన్ని విధాలా అతన్ని విమర్శించినా సహనంతో, సంయమనంతో అందరిని కలుపుకుని అందరిని మెప్పించి, ఒప్పించే విధానం అతనిదని గ్రామపంచాయితీ సిబ్బందే అనుకోవడం విశేషంగా చెప్పవచ్చు.

**--- సామాజిక సేవలో తనదైన ముద్ర**

పేదోడి పక్షాన అహర్నిషలు కృషి చేయాలనే తపనతో ఎన్నో రకాలుగా సామాజిక సేవలో కీలక భూమిక పోషిస్తున్న వ్యక్తి తను. కరోనా విజృంభిస్తున్న విపత్కర పరిస్థితుల్లో కరోనా భాధిత కుటుంబాలకు మొండితనంతో ప్రత్యక్ష దైవంగా మారి సేవ చేసిన ఘనుడు.ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిస్తే చాలు నిస్వార్ధంతో వారికి అండగా నిలబడి మనోధైర్యాన్ని కల్పించడంతో పాటు చేయూతను అందినన్నా..ఒకరికొకరు సహాయం చేయడానికే దేవుడు మనిషి జన్మనిచ్చాడని ప్రగాఢంగా నమ్ముతూ హంగు ఆర్భాటాలకు తావులేకుండా అవసరమైన వారికి అండగా నిలవడంలో ఎప్పుడూ ముందుంటాడు.



# డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13 వర్ధంతి

**మండల సహకార సంఘం అధ్యక్షులు పన్నాల యల్లారెడ్డి**

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో మహానేత, స్వర్గీయ డా. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి వైఎస్ . చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ మహానేత అని, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌పార్టీని ప్రాంతీయ పార్టీలా ప్రజలలోకి తీసుకెళ్లి ఎన్నో చిరస్మరనీయమైన విజయాలు సాధించారని ఆయన కొనియాడారు. 1978లో తొలిసారిగా పులివెందులు అస్లెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆరు సార్లు ఎన్నికవగా, నాలుగు సార్లు కడప లోక్ సభ నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌లో అడుగుపెట్టారని అన్నారు. ఆయన పోటీ చేసిన ప్రతి ఎన్నికలో విజయం సాధించారన్నారు. 2003 మందు వేసవిలో 1460 కి. మీటర్లు పాదయాత్ర చేసిన మహా నేత అని కొనియాడారు. ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలైన ఆరోగ్యశ్రీ, 108, 104, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలు ప్రజలకు అందించిన మహా నేత అని ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి సహకార సంఘం అధ్యక్షులు పులి సంపత్,జిల్లా నాయకులు కణతల నాగేంద్రరావు, పాల దుగు వెంకట కృష్ణ, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు జెట్టి సోమయ్య, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కృష్ణ, వెంకటస్వామి, స్వామి పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులకు బుద్ది చెప్పే రోజులు దగ్గరపడ్డాయి

**--- కల్లుగీత కార్మిక సంఘం**

**జిల్లా యువజన విభాగం కన్వీనర్ శ్రీకాంత్ గౌడ్**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

మల్లంపల్లి మండల సాధన సమితి రిలే నిరహార దీక్షలు 38వ రోజుకు చేరగా ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా యువజన విభాగం కన్వీనర్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా నాయకులు రిలే నిరహార దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మల్లంపల్లి మండల ప్రజలంతా ఏకమై పోరాడుతుంటే హామీలు ఇచ్చి గెలిచిన రాజకీయ నాయకులు మాత్రం రోజుకో వేషం, పూటకో మాట అన్నట్లు ప్రవర్తించడం సరికాదని, మోసానికి కూడా పరిమితులు ఉంటాయని పరిమితి దాటి ప్రవర్తిస్తే గ్రామ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సాధన సమితి శాంతియుత కార్యక్రమాలతో పాటు ప్రజా ప్రతినిధులకు బుద్ది చెప్పే కార్యక్రమాలను అమలు చేయబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చందా రాము, బక్కి నాగరాజు, తోటకూరి శ్రీకాంత్, బాబుల్, జింక వేణు, మాచర్ల రాజు, అల్లపు రాజు, చిమ్మని నరేష్, గొట్టెముక్కుల రాకేష్ వర్మ, బలుగు గణేష్, దాసరి వెంకటేష్, నల్లెల రాజేష్. అఖిల పక్ష నాయకులు డాక్టర్ రవిబాబు, చిట్టి రెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి, చెరుకుపెల్లి శ్రీకాంత్ రెడ్డి, ముత్యాల వెంకటేశ్వర్లు, కందగట్ల ప్రదీప్, కర్ణాకర్ రెడ్డి, గూడెపు రాజిరెడ్డి, ల్యాద లక్ష్మణ్, రాజేశ్వర్ రావు, భాషబోయిన సురేష్, తాళ్లపెల్లి సాంబన్న, కొంగరి నరేందర్, కొంగరి పైడి, లద్దునూరి రాజశేఖర్, మంద చింటు తదితరులు పాల్గొన్నారు.




# ములుగులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**సంక్షేమ పథకాల పితామహుడు వైఎస్సార్**

**జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి**

*ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఆధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స ్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్సార్ తెలంగాణ పార్టీ ములుగు జిల్లా



అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లో నిలిచిపోయాయి. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్య, ఇందిరమ్మ ఇల్లు, ఏకకాలంలో పంట రుణమాఫీ, పావుల వడ్డీ, 108, 104 పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడని ఆయన తెలిపారు. ములుగు మండల అధ్యక్షులు కొండబోయిన దిలీప్ మాట్లాడుతూ దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలు రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అన్న తిరుపతి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు దుగ్యాల ప్రవీణ్, అధికార ప్రతినిధి మెట్టు సురేష్, వెంకటాపురం మండల అధ్యక్షులు బల్ల ప్రతాప్, తాడ్వాయి మండల అధ్యక్షులు భాగే నరసింహులు, యూత్ నాయకులు గణేష్, కిరణ్, సుమంత్ పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్‌లు నిరుపేదలకు అండ

**ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య**

**జడ్పీటీసీ గై రుద్రమ దేవిఅశోక్**

**డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్**

*ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :*

ఆసరా పెన్షన్‌లు నిరుపద ప్రజలకు అండగా ఉంటున్నాయని వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమదేవి



అశోక్, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్‌లు అన్నారు. వెంకటాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన పెన్షన్‌లను ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆసరా పింఛన్‌లు 65 ఏళ్ల నుండి 57 ఏళ్లకు తగ్గించడంతో రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ మాట్లాడుతూ డయాలసిస్ రోగులకు, వికలాంగులకు 3016 అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అని ఆమె అన్నారు. డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్ మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు మేలు చేసేందుకు సిఎం కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్, ఎంపిటీసీ పోశాల అనిత వీరమల్లు, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, మైనార్టీ మండల అధ్యక్షులు అస్లాం భాషా, తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఏరులై పారుతున్న గుడుంబా

## నిబంధనలకు విరుద్ధంగా గుడుంబా విక్రయాలు

## ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే ఈదందా

**శాయంపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పచ్చని పల్లెల్లో చిచ్చురేపుతున్న నాటుసారాను ప్రభుత్వం నిషేధించినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఏరులై పారుతుంది. మండలాలకు పగలు రాత్రి అనే తేడా లేకుండా వాహనాల ద్వార అక్రమంగా తరలించి విక్రయాలు జరుగుతున్నప్పటికీ నిఘా పెట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు పటి ్టంచుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో ప్రజల్లో అనుమానం వ్యక్తం అవుతున్నాయి. గ్రామాల్లో పుష్కలంగా నాటుసారా లభించంతో అధిక మొత్తంలో సేవించే అనారోగ్యం పాలవుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం గుడుంబా విక్రయాలు జరిపితే వ్యక్తులపై పీడీయాక్టు కేసు నమోదు చేయాలని చెబుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించడం వెనుక మతలబు ఏమిటని ప్రజలు వాపోతున్నారు.? మండలంలో నల్లబెల్లం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. సారాకు బానిసై జనం అటు జేబులకు ఇటు ఆరోగ్యాన్ని గుల్లా చేసుకుంటున్నారు. అధికారుల అమ్యామ్యాలతో సారాతయారీ మళ్లీ ఊపందుకుంటోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2014లో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే సారాను సంపూర్ణంగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టింది.

దీనిపై ఆధారపడిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించింది. కొన్నిప్రాంతాల్లో నల్లబెల్లం దొరక్కపోవడంతో చక్కెర వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. మరికొన్నిచోట్ల మొలాసిస్‌తో నాటుసారా కాస్తున్నారు. కల్తీసారాతో కొందరు ఆస్పత్రుల పాలవుతుంటే ఇంకొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎకై ్సజ్‌శాక అధికారులు గుడుంబా తయారిదారులపై దాడులు జరుపుతున్నా గ్రామాలలో గుడుంబా తీయడం ఆపడం లేదు. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా గుడుంబా స్థావరాలపై నిఘా కొరవడడంతో గ్రామీణ ప్రాంతాలతోపాటు పొలాలు, చేన్లు, ఇండ్ల మధ్యనేకాపుసారాయిని కాస్తున్నారు. గుడుంబా తయారు చేసినా, రవాణా చేసినా అమ్మకాలు చేపట్టినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారులుజారీ చేసిన హెచ్చరికలు గుడుంబా తయారీదారులు, అమ్మకందారులు పెడచెవిన పెడుతున్నారు. దానికి తోడు అత్యాశతో గుడుంబా తయారీలో స్పిరిట్, ద్రావణం, జీడిగింజల మిశ్రమం, యూరియా, నల్లచెక్క లాంటి ప్రమాదకర ఘాటుపదార్థాలను కలపడంతో ప్రజల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ప్రాణాపాయ స్థితిలోకి నెట్టివేస్తున్నారు.

గుడుంబాతో ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. చిన్నవయస్సులోనే నాటుసారాకు బానిసై అనేకమంది మృత్యువాత పడగా చాలా మంది మహిళలు వితంతువులుగా మారిన తీరు కలచివేస్తుంది. మస్తు డిమాండ్‌తో ప్రస్తుతం గుడుంబా వ్యాపారం మూడుపువ్వులు.. ఆరుకాయలు అన్నచందంగా మారింది. గ్రామాల్లో బెల్టుషాపుల కంటే గుడుంబాకి గిరికీ బాగాపెరిగిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుడుంబానుత్వరగా అరికట్టాలని మహిళలు కోరుకుంటున్నారు.





# కేసీఆర్ పాలనతో ప్రతి ఇంటా సంక్షేమం

## లబ్ధిదారులకు పెన్షన్‌కార్డులు పంపిణీచేసిన ఎమ్మెల్యే, జడ్పీచైర్‌పర్సన్



**శాయంపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ పాలనలో ప్రతీ పథకం సంక్షేమానికి నిలువుటద్దంగా నిలుస్తోందని, పేదప్రజల ముఖాల్లో సంతోషాన్ని చిగురించేలా చేస్తున్నాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పేర్కొన్నారు. శాయంపేట మండలకేంద్రంలోని పలుగ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో శాయంపేట, కొత్తగట్టు సింగారం, తహారాపూర్, పత్తిపాక, హుస్సేన్‌పల్లి, ప్రగతిసింగారం గ్రామాలకు చెందిన 555మంది నూతన పెన్షన్‌దారులకు కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే, జడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు బాధపడకూడవద్దనే గొప్ప సంకల్పంతో సంక్షేమపథకాలు, పెన్షన్లు అమలు చేస్తున్న ప్రజామోద పాలకుడిగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు, ప్రతిముఖంలో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. బంగారు తెలంగాణ కళ్లముందు సాక్షాత్కరమయ్యే సమయం ఆసన్నమైందని, అర్హులైన వారందరికి పెన్షన్ వస్తుందని, ఎవరూ అధైర్యపడవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ, సొసైటీ చైర్మన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, అధ్యక్షుడు పార్టీనాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాకు ఘోర అవమానం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాకేంద్రంలోని ప్రతీ ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ఇండ్లలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా జాతీయ భక్తితో జెండాలను ఎగురవేశారు. ఇప్పటికీ మరికొందరు వారి ఇండ్లపై అలాగే ఉంచుకున్నప్పటికీ జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ కార్యాలయంలో జాతీయ జెండాను మూలకుపెట్టి అదనంగా కట్టెలు పెట్టడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. సంబంధిత అధికారికి జాతీయ జెండాపై ఏ మాత్రం భక్తి భావం లేదని, ప్రతీరోజు వాష్‌రూమ్‌కు వెళ్లివచ్చి తుడుచుకునే టవల్‌పక్కనే ఉన్న జాతీయ జెండాను చూసీ చూడనట్లుగా ఉండటంపై పలువురు అధికారి తీరుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా సదరు అధికారి తీరుపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





# నిమజ్జనాన్ని పకడ్బంధీగా నిర్వహించండి

## జెసి హరిసింగ్



**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** వినాయక నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు జరగకుండా పకడ్బంగా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ హరిసింగ్ అన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని దామెర చెరువులో నిమజ్జనం ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగనే ఈ ఏడాది కూడా నిమజ్జనాన్ని నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపల్, రెవిన్యూ, పోలీస్, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో నిమజ్జనం ఏర్పాట్లను చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఆయనతో పాటు స్థానిక ఆర్డీవో పవన్‌కుమార్, తహసీల్దార్ రాంమూర్తి, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, కమీషనర్ వెంకటస్వామి, సిఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐ రవీందర్, నీటిపారుదల శాఖ డీఈ రాంప్రసాద్, మున్సిపల్ సిపివో వీరస్వామి, ఎఇ శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌యార్డులో టెక్నాలజీ పరికరాల ఏర్పాటుపై అవగాహన

## వ్యవసాయ మార్కెట్‌లో ఈనాం అధికారుల తనిఖీలు



**జనగామ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** జనగామ వ్యవసాయ మార్కెట్‌యార్డులో శుక్రవారం ఈనామ్ విభాగం అధికారి చంద్రశేఖర్, అగ్రికల్చర్ మార్కెట్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఇన్‌చార్జి రవికుమార్ మార్కెట్‌యార్డులో పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బాల్దె విజయ సిద్దిలింగం ఆధ్వర్యంలో ప్రభుత్వం నూతనంగా ఈనాం టెక్నాలజీ సిస్టమ్‌పై కలెక్టర్ శివలింగయ్య ఆదేశాల మేరకు చైర్‌పర్సన్ కార్యాలయంలో ట్రేడర్స్‌కి అవగాహన కలి ్పంచారు. ఈసందర్భంగా విజయసిద్దిలింగం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో 28లక్షల విలువగల అత్యాధునిక టెక్నాలజీతో ఈనాం మిషనరీ విభాగాలను సంబంధిత కార్యాలయంను జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకుగాను ఎనిమిది లక్షల రూపాయలను కేంద్ర ప్రభుత్వం, 20లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరుగుతుందని ఈనామ్ వ్యవస్థ అత్యధిక పరికరంతో రైతులకు నిముషాల్లోనే ట్రేడింగ్ వ్యవస్థ ఫలితం చేకూరుతుందని తెలిపారు. ఇంతకుముందు ఉన్న టెక్నాలజీతో రైతులకు సుమారు 30నిమిషాలు పట్టేదని, ఇప్పుడు వచ్చే పరికరంతో కేవలం ఒక నిముషంలోనే ఈనామ్ పూర్తవుతుందని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జీవన్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ చైర్‌పర్సన్ బాల్దె విజయసిద్దిలింగం, ట్రేడర్స్ కలెక్టర్ కార్యాలయానికి వెల్లి దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యకు అందచేశారు. అనంతరం కలెక్టర్‌కు మొక్కను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# భారత్ జోడో పాదయాత్ర సమన్వయ కర్తగా కేంద్ర మాజీ మంత్రి

**మహబూబాబాద్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**



దేశంలో విచ్ఛిన్నకరమైన శక్తులు పెచ్చుపెరిగిపోతూ దేశాన్ని కుల, మత, ప్రాంత వర్గాలుగా విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూసు ్తన్న వారికి ఈ నెల 7నుండి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు 150 రోజుల పాటు సాగనున్న ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రను ప్రారంభిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర యాత్ర సమన్వయ కర్తగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ నియమితులయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేశారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### -పేద ఇంటికుటుంబానికి ఆసరాగా కళ్యాణ లక్ష్మి, షాధీముభారక్ పథకం

### -తెలంగాణ ఆడబిడ్డలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న కేసీఆర్

### -ఎమ్మెల్యే ఆరూరి రమేష్

*మామునూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

తెలంగాణలో పేద ప్రజల సంక్షేమం కోసం పూర్తి భరోసానిస్తూ, పేద ఇంటి కుటుంబాలకు పెద్ద దిక్కుగా కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ పథకాలు ముందకు వెళ్తున్నాయి. అలాగే తెలంగాణలో పేద ఇంటి ఆడబిడ్డకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నది కేసీఆర్ అని అన్నారు. ఎక్కడ లేని పథకాలను ప్రవేశపెడుతున్నది దేశంలో కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వమేనని గర్వంగా చెప్పగలమని వరంగల్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. వివరాల్లోకి వెళితే గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని 8 మంది కళ్యాణ లక్ష్మి షాధీముబారక్ లబ్ధిదారులకు 8లక్షల 28వేల విలువగల చెక్కులను, 10 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 4లక్షల 08వేల రూపాయల విలువగల చెక్కులను మామునూర్ లోని హెచ్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెలేనయ ఆరూరి రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూరినత భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ పండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చెరువు భూమి కబ్జా చేసి నీటి ముసలిలా మింగుతూ మనుకున్న ఘనుడు

### గతంలో చెరువు మట్టిని మింగిన ఇంద్ర ఘనుడు

### -గ్రామ పెద్దలు, ఆయకట్టు రైతుల ఫిర్యాదుతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం

### -ఎర్రకుంట చెరువు విచారణకు కదిలిన ఆర్డీఓ బృందం

*మామునూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

ప్రభుత్వ భూములు చెరువు శిఖం, లావాణు పట్టా, అసైన్డ్ భూములను కబ్జా చేసి కోట్లు సంపాదిస్తూ రాజభోగాలు అనుభవిస్తున్న కేడీలి, రియాల్టర్లు నగరంలో కోకొల్లలు, అంతే కాకుండా ప్రభుత్వ భూములను కబ్జాచేస్తున్న క్రమంలో ఆ చుట్టూ భూమి కలిగి ఉన్న రైతులను ఏదో రకంగా ఇబ్బందులకు గురిచేయాలని పత్రాలను మార్చి హద్దులు మార్చి దారికి అడ్డులేకుండా అడ్డమైన దారులు వెతికి అల్లర్లు సృష్టించి డబ్బు సంపాదనే ధ్యేయంగా రాజబోగాలకు రాచబాటలు వేసుకోవడం భూమి దొంగల నైజాం. కాని కొంచెం అంటూ ఇటు అయినా అలాంటి కోవకుచెందిన ప్రభుత్వ చెరువు శిఖం భూమి కబ్జాకు గురైన భూమి వివరాల్లోకి వెళితే ఖిలా వరంగల్ మండలం బొల్లికొంట ఎర్రకుంట చెరువు శిఖం భూమి సర్వే నెం. 467లో గల 20 గుంటల భూమిని దొంతి ఇంద్ర సేనా రెడ్డి కబ్జా చేసి కొల్లగొట్టి కోట్లు సంపాదించాలనుకున్న అతగాడు ఏకంగా వరి పంటను దర్జాగా వేసుకున్నాడు. గతంలో చెరువుమట్టి అమ్ముకొని సొమ్ము చేసుకున్న ఆ ఇంద్ర ఘనుడిని ప్రభుద్దుడి బొల్లికుంట గ్రామ ఆయకట్టు రైతులు దొంతి కృష్ణా రెడ్డి సోల్తీ నరేందర్ గౌడ్, కమలాకర్ భిక్షపతి శ్రీనివాస్ పలువురు కలిసి ఎర్రకుంట చెరువు శిఖం భూమి బొల్లికుంట ప్రజల ముందు తతంగం మొత్తం బట్టబయలు చేసి సంబంధిత అధికారులకు పత్రాల రూపం సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని కోరారు. దానితో ఇన్ని రోజులు నతనతనడకన నడిచిన విచారణ ఎట్టకేలకు ఆర్డీఓ మహేందర్ జీ ఆధ్వర్యంలో రెవెన్యూ బృందం, ఖిలా వరంగల్ మండల తహశీల్దారన ఫణి కుమార్, సర్వేయర్లు, సంబంధిత అధికారులు హాజరై ఎర్రకుంట చెరువు శిఖం భూమిపై విచారణ చేసి కబ్జా దారుడు ఇంద్రసేనా రెడ్డికి నోటీసులు జారీ చేసి ఆక్రమించిన భూమి ప్రభుత్వానికి అప్పచెప్పాలని, అలాగే ఫీడర్ చానల్ తీసి చెరువు వర్షం నీరు చేరే విధంగా చేయాలని లేని పక్షంలో చర్యలు తీసుకోబడతాయని తెలుపుతూ త్వరలో శిఖం భూమి హద్దులు ఏర్పాటు చేస్తామని ఆయకట్టు రైతులు, గ్రామస్థుల ముందు అధికారులు తెలియజేశారు.



## జాతీయ రహదారిపై దిక్సూచీలు ఏర్పాటు

### -వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్

*వరంగల్ క్రైమ్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

వరంగల్ డివిజన్ పరిధిలో ప్రమాదాలు జరగకుండా జాతీయ రహదారిపై దిక్సూచీలు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్ తెలిపారు. అందులో భాగంగా మీల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉర్సుగుట్ట ప్రాంతంలో రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా దిక్సూచీలను ఏర్పాటు చేసిన అంనతరం ఏసీపీ మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనాలు నడిపే క్రమంలో సూచికల ప్రకారం వేగాన్ని పెంచి నడపాలన్నారు. అతివేగంగా నడపడంతో ఇతర వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వేగాన్ని నియంత్రించి వాహనాలు నడిపితే క్షేమంగా ఇంటికి చేరుకోవచ్చన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై వాహనాలు నడపాల్సి వస్తే తప్పనిసరిగా దిక్సూచీలను పరిగణలోకి తీసుకుంటే ప్రమాదాలు చాలావరకు నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిల్స్ కాలనీ ఎస్సై ముత్యం రాజేందర్, సిబ్బంది సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ నిజాయితీ అభినందనీయం

*వరంగల్ క్రైమ్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

ఆటో డ్రైవర్ నిజాయితీ అభినందనీయమని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం వరంగల్ స్వర్ణ ప్యాలెస్ ప్రాంతానికి చెందిన నాగవెల్లి నీలిమ తన కూతుర్ని వెంకటేశ్వర హాస్పటల్‌లో చూపించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో ఆటోలో తన హ్యాండ్ బ్యాగ్‌ని మరిచి ఇంటికి వెళ్లిపోయింది. మరిచిపోయిన బ్యాగును డాక్టర్స్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ ఎస్ కే సమద్ నిజాయితీతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాబులాల్ అప్పచెప్పడం జరిగింది. తనదైన రీతిలో సమాచారం తెలుసుకొని పోగొట్టుకున్న మహిళకి పోచమ్మమైదానం సెంటర్‌లో హ్యాండ్ బ్యాగ్ అందులో ఉన్న సెల్‌ఫోన్‌ని అప్పజెప్పడం జరిగింది. నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్‌ని బాబులాల్ ఇన్స్పెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఎస్సై పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ వార్త

## బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం అవివేకం

*ఖిలావరంగల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే అని వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పాలకుర్తి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం వరంగల్‌లోని ఏకలవ్య భవనంలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించడాన్ని ఏకపక్ష నిర్ణయాన్ని ప్రజాస్వామనయ వ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖిస్తూ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు దళిత గిరిజన సంఘాలు అంబేద్కర్ సంఘాలు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘాలు వ్యతిరేకించాలని ప్రభుత్వం ఒంటెద్దు పోకడలని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వెంటనే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఉన్న చోటనే అదే స్థలంలోనే ఉంచాలని దళిత గిరిజన సంఘాలు, ప్రజల సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా చట్టానికి లోబడి శాంతియుతంగా ప్రజాస్వామ్య హక్కులను రక్షించుకోవాలని పాలకుర్తి విజయ్ అన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నిర్వహించిన వరంగల్ ట్రాఫిక్ సీఐ బాబులాల్

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగర పోలీస్ కమీషనర్ తరుణ్ జోషి ఉత్తర్వుల మేకు అడిషనల్ డీసీపీ పుష్పారెడ్డి ఆదేశానుసారం వరంగల్ ట్రాఫిక్ సీఐ బాబులాల్ ఆధ్వర్యంలో పోచమ్మమైదానం జంక్షన్‌లో దేశాయ్‌పేట్ రోడ్డు నందు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి పలువురు మందుబాబులపై డ్రంక్ అండ్‌డ్రైవ్ కేసులు నమోదు చేశామని ట్రాఫిక్ సీఐ బాబులాల్ తెలిపారు. ముఖ్యంగామైనర్ బాల బాలికలకు తల్లిదండ్రులు ఇతరులు వాహనాలు ఇవ్వకూడదని అలా ఇచ్చినట్లయితే వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తప్పవని అంతేకాకుండా వాహనాలపై వస్తున్న క్రమంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పేపర్లు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని జరుగుతున్న ప్రమాదాల్లో కళ్ళు కాళ్ళు కోల్పోయి ఎంతో మంది యాక్సిడెంట్‌లు జరిగి అంగవైకల్యంతో బాధపడుతున్నారని అంతేకాకుండా కొందరు జీవితాలు కూడా కోల్పోయారని వాళ్లలా మీ కుటుంబాల ఇంటి పెద్దదిక్కును కోల్పోకూడదని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని అలాగే వరంగల్ పోలీసులకు సహకరించాలని సిఐ బాబులాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మందికి కౌన్సిలింగ్ కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్సై రాజబాబు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.






## రెడ్డిస్ట్రీట్ వినాయకమండపం వద్ద మహాఅన్నదానం



**జనగామ టౌన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** జనగామ జిల్లాకేంద్రంలోని రెడ్డిస్ట్రీట్ రిలయన్స్ టవర్ సమీపంనందు గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా గణేష్ మండపం నందు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం గణేష్ నవరాత్రోత్సవాల కమిటీ సభ్యులు జైనరమేష్ సంధ్యారాణి దంపతుల కుమార్తె జైన శృతిక జన్మదినం సందర్భంగా వేడుకలను గణేష్ మండపం నందు అన్నదానంతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుమారు 400మందికి అన్నదానం చేశారు. అన్నదానం కార్యక్రమాన్ని గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ప్రారంభించి మాట్లాడుతూ అన్నిదానాలకన్నా అన్నదానం గొప్పదని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో సంఘటిత శక్తి ఏర్పడుతుందన్నారు. ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న శృతికకు ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్ మహంకాళిహరిశ్చంద్రగుప్తా, చారబుడ్ల సురేందర్‌రెడ్డి, యాదగిరి, బాలమణి, శృతికానందన్, మోకు లతా ఉపేందర్‌రెడ్డి, చింతల తిరుమల లక్ష్మణ్, మార్గం విజయారవి, సురేష్‌రెడ్డి, పూలమ్మ తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో బీజేపీ జెండాఎగురవేయడం ఖాయం

### బీజేపీ జాతీయ కార్యదర్శి యాదవ్ సత్యకుమార్



**జనగామ టౌన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** జనగామ జిల్లా పార్టీ కార్యాలయానికి శుక్రవారం బీజేపీ జాతీయ కార్యదర్శి యాదవ్ సత్యకుమార్ రాక సందర్భంగా వారిని పార్టీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో శరవేగంగా దూసుకపోతుందని, జనగామ జిల్లాలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని సర్వేల ద్వారా తెలుసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా బీజేపీ కార్యకర్తలు అకుంఠిత దీక్షతో కష్టపడే సమయం ఆసన్నమైందని తెలియచేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సత్యం, బీజేపీ ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, బీజేపీ ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, భాస్కర్‌రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు వారణాసి పవన్‌శర్మ, సానబోయిన మంగశంకర్, వినయ్ కుమార్, సంపత్‌కుమార్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు గోదుమల అశోక్, పులిగిల్లచంద్రయ్య, సముద్రాల సందీప్, తోకల హరీష్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుకు సన్మానం

**జఫర్‌గడ్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మంపేట మండల ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న యెరువ లిల్లిమేరి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైనందున శుక్రవారం పాఠశాల చైర్మన్ కుంభోజి మహేదవ్ శాలువాతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మాస్కూల్‌ను రాష్ట్రస్థాయిలో వచ్చినందుకు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మాచర్ల చందర్, ఉపాధ్యాయులు రాణి, శైలజ, మంజుల, చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల వరకు నియోజకవర్గానికి 1500మందికి దళితబంధు

### ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**లింగాలఘణపురం, ప్రభాతవార్త:** లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామానికి కొత్తగా మంజూరైన 206ఆసరా పెన్షన్ కార్డులను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పంపిణీ చేశారు. మండలంలోని నెల్లుట్ల గ్రామంలో దళితబంధు ద్వారా ఎమ్మెల్యే ఆశీస్సులతో మంజూరైన నల్లరాహులు నూతనంగా ఏర్పాటుచేసిన లక్కీహార్డ్‌వేర్ అండ్ సిమెంట్‌షాపును ఎమ్మెల్యే రాజయ్య రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అతిపెద్ద ఎస్సీ నియోజకవర్గం. ఈ నియోజక వర్గంలో 85,720మంది దళితులు ఉన్నారని, ఇందులో 95శాతం మాదిగలు, 4శాతం మాలలు, ఒకశాతం ఇతర ఉపకులాలకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. ఐతే ప్రతీ 250సమగ్ర కుటుంబాలకు ఒకరికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఐతే నెల్లుట్ల గ్రామానికి ఇద్దరికి కూడా దళితబంధు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా, ఇప్పుడు మళ్లీ నియోజకవర్గానికి 1500 దళితబంధు రావడంజరిగిందని, ప్రతీ వంద సమగ్ర కుటుంబాలకు ఆరుగురి చొప్పున ఇవ్వడానికి అవకాశం ఉందన్నారు. నియోజకవర్గానికి 3వేల ఇండ్లు మంజూరు కావడం జరిగిందని, రాబోయే ఎన్నికల వరకు నియోజకవర్గానికి 1500మందికి దళితబంధు, 3వేల ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 46లక్షల మందికి ఆసరా పెన్షన్లు ఇవ్వడానికి సంవత్సరానికి 12వేల కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చు చేస్తున్నారని తెలిపారు. నెల్లుట్ల గ్రామానికి కొత్తగా 206మందికి ఆసరాపెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. ఎవరికైనా పెన్షన్‌కార్డులు రాకపోతే ఎవరు కూడా బాధపడకూడదని, 8వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకుంటే వారందరికి కూడా మరల పెన్షన్ మంజూరు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, మండపార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దూసరి గణపతి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ వర్ డ్ర చైర్మన్ బొల్లంపల్లినాగేందర్, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**పాలకుర్తి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వరీయ డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా మండలకాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని తీగారంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలోనే రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్‌మెంట్, 108అంబులెన్స్‌సేవలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రైతు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది వైఎస్ఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగంకుమార్, నాయకులు మల్లారెడ్డి, పెంటయ్య, యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, కడుదూరి ప్రభాకర్, కత్తులరాజు, ఐలేష్, హరీష్, బైరుభార్గవ్, నాగయ్య, కత్తుల భిక్షపతి, యాకయ్య, మహేందర్, సోమ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**– రఘునాథపల్లిలో..:**

దివంగత సీఎం వైఎస్ఆర్ ప్రజాసంక్షేమంకోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన చిరస్మరణీయుడుగా నిలిచారని వైఎస్ఆర్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సంగాల యిర్మియా అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు గౌరబోయిన సమ్మయ్య ఆధ్వర్యంలో మండలంలోని కంచనపల్లిలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ కూడలిలోని బారీ వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పాలతో అభిషేకం చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు. రఘునాథపల్లి బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ చిత్రపటం వద్దనివాళులర్పించారు. పల్లెల్లో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో



వైఎస్ఆర్‌టీపీ నాయకులు గౌడబోయిన సమ్మయ్య, మునపట్లు నరేష్ పాల్గొన్నారు.

**బచ్చన్నపేటలో..:**

జనహృదయనేత పేదల పెన్నిది బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని కట్కూరు గ్రామంలోగుంటిపల్లి వెంకటేశ్ కుటుంబ సభ్యులు ఘన నివాళులర్పించారు. పాత జ్ఞాపకం గుర్తుచేసుకుంటు వైఎస్ఆర్ చేసిన అభివృద్ధి పథకాలను చూసి గుంటుపల్లి వెంకటేశ్ అభిమానిగా మారడం జరిగింది. అభిమానిగా మారిన తరుణంలో వైఎస్ఆర్ అకాల మరణ విర్త విన్న గుంటిపల్లి వెంకటేశ్ మృతిచెందాడు. కాగా, ఈరోజు కుటుంబ సభ్యులు వాళ్ల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటు నివాళులర్పించారు.

**కొడకండ్లలో..:**

వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా పాలకురి_త నియోజకవర్గ కోఆర్డినేటర్ సింగారం రవీందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ తల్లిసెంటర్‌లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

## ఈనెల నుంచి బయోమెట్రిక్ విధానం అమలు



**జనగామ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** కోవిడ్ తరువాత ఈనెల నుంచి బయోమెట్రిక్ విధానాన్ని అమలుచేస్తూ 12కేజీబీవీ పాఠశాలలు, ఒక అర్బన్‌రెసిడెన్షియల్ స్కూళ్లలో ఈపాస్ మిషన్ల ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయనున్నారు.

దీనికి సంబంధించి శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో డీఈవో కె.రాము, గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గౌసియాబేగం , ఈపాస్ డి స్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కార్తిక్, ఇంజనీర్ రాజు, రిసోర్స్‌పర్సన్ హరిప్రసాద్ 12మండలాల కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, అకౌంటెంట్లు, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్లకు ఈపాస్ మిషన్ విత్ అడాప్టర్ అందించి పనిచేయడానికి అనుగుణంగా అన్నిరకాల టెక్నికల్ సపోర్ట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఈపాస్ మిషన్ల పని విధానాన్ని వివరించడం జరిగిందని, ఏవిధమైన సాంకేతిక సమస్యలు ఏర్పడినా హార్డ్‌వేర్‌లోపాలు జరిగినా ఉచిత స్కూల్‌పాయింట్ సహకారాన్ని అందించడం జరుగుతుందన్నారు.

## బంజారుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

**పాలకుర్తి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కొంతమంది బంజారాల పేరుతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని బంజారుల ఆత్మగౌరవం కాపాడేందుకు అందరు కృషిచేయాలని కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షుడు లావుడ్యా భాస్కర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీజ్ ఉత్సవ కమిటీ పేరుతో శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ పేరుమీద కార్యక్రమాలు నిర్వహించి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, బంజారాలు అంటే కేవలం ఒక పార్టీకి చెందినవారు కాదని పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకుని పోవాలని, చేసే ప్రతీ కార్యక్రమం అందరికి సమాచారం ఇస్తూ బంజారాల మనోభావాలను దెబ్బతీయకుండా కార్యక్రమాలు చేయాలని అన్నారు. పార్టీలకు అతీతంగా కమిటీవేసి కమిటీ ఆధ్వర్యంలో గుడి నిర్మాణం, కమ్యునిటి హాల్ నిర్మాణం చేపట్టాలని, దానికి కొందరు అధికారులు ఒకే ఒక పార్టీకి మద్దతు ఏకపక్షంగా మాట్లాడడం మానుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, సురేష్, ప్రధాన కార్యదర్శి లకావత్ రవి, ఉపసర్పంచ్ బోడ మహేందర్, సీనియర్ నాయకులు బానోతు రమేష్‌నాయక్, భూక్య శ్రీనివాస్, రాథోడ్ పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

## బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

## గణనాథులను దర్శించుకున్న సునీల్ రెడ్డి

**కాటారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని గారెపల్లిలో తోట రాధా-సురేష్ (ఎన్నారై) ఆధ్వర్యంలో, గాండ్ల కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీపాద కాలనీలో మరియు దేవరాంపల్లి గ్రామంలో నవరాత్రుల సందర్భంగా సునీల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి కొలువు ధీరిన గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొండ రాజమల్లు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు పూసాల రాజేంద్రప్రసాద్, గంట అంకయ్య, ఓబీసీ మండల అధ్యక్షుడు కొలుగూరి రవీందర్, సీనీయర్ నాయకులు దామరపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**-బిజేపిలో చేరిక..**
భారతీయ జనతా పార్టీ(బిజేపి) కాటారం కార్యాలయంలో శుక్రవారం బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చిలువేరి లింగయ్యకు రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.








# ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయండి

## చేనేత రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా.ఎలుబాక సుజాత

**కాటారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్స వాన్ని విజయవంతం చేయాలని జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు డా.ఎలుబాక సుజాత రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం పిలుపునిచ్చారు. గత నెల 12న రాఖీ పౌర్ణమి నుండి జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కార్యరూపం దాల్చింది. శరవేగంగా చేనేతకు చేయూతనివ్వాలనే సదుద్దేశ్యంతో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి కమిటీలో భాగస్వాములు ఐన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర కమిటీలో ప్రసుత్తం 96మందిని తీసుకున్నట్లు ప్రకటించారు. 33జిల్లాల్లోని ప్రతిష్టాత్మక పట్టణాల నుండి ప్రాతినిధ్యం కల్పించినట్లు, వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికి స్థానం కల్పించి వారికి సామాజిక హోదా కల్పించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మూడు, నాలుగు జిల్లాల నుండి ప్రాతినిధ్యం ఇవ్వాల్సి ఉందని, ఈనెల 11న ఆదివారం ఉదయం 11గంటలకు హైదరాబాద్ మహ నగరం ఎల్బి నగర్‌లో కమిటీ ప్రమాణ స్వీకారం మరియు సాధారణ ప్రథమ సమావేశం నిర్వహించడానికి సన్నాహలు చేస్తున్నట్లు తెలిపారు. కావున కర్తవ్య నిర్వాహణలో భాగంగా చేనేత వస్త్రాలు ధరించి ప్రాచీన కళను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు.

# మృతురాలి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
మండల కేంద్రానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం సీఈవో నాగెల్లి మొగిళి తల్లి బుచ్చమ్మ (85) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ మృతురాలి అంతిమయాత్రలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని ఆ కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, సొసైటి డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

**మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు**
పిఎసిఎస్ సీఈవో నాగెల్లి మొగిళి తల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. వీరి వెట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్, నాయకులు, రవీందర్, శేఖర్‌గౌడ్, రాంమూర్తి, ఉపేందర్‌రెడ్డి,రాజ్‌కుమార్, సంపత్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చర్యలు తీసుకోవాలంటూ ఆర్డీవోకు ఫిర్యాదు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
రాత్రి సమయంలో తన పొలాన్ని గడ్డిమందు కొట్టి తనను నష్టపరిచిన వ్యక్తిపై చర్యలను తీసుకోవాలిన బాదిత రైతు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే చెన్నారావుపేట గ్రామానికి చెందిన చెలుకలపెల్లి రాజు అనే వ్యవసాయ రైతుకు గ్రామ శివారు 555/10.38 గుంటల భూమి కలదని గత సంవత్సరం నా భూమి నేను దున్ని నాటు వేసుకొగా అదే గ్రామానికి చెందిన చిలుకలపల్లి నర్సింహస్వామి గత సంవత్సరం పొలాన్ని పూర్తిగా ట్రాక్టర్‌తో దున్నించాడని అప్పుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మళ్లీ ఈ సంవత్సరం పంట పొలాన్ని గడ్డి మందు కొట్టగా పొలం పూర్తిగా చనిపోయిందని ఇట్టి విషయాన్ని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. నర్సింహారెడ్డి అంతటితో ఊరుకోగా నేను వీఆర్వోను నాపై ఎన్ని కేసులు పెట్టినా నాకేం కాదని బెదిరిస్తున్నాడని ఇప్పటికనా అధికారులు స్పందించి తనకు తగు న్యాయం చేయాలని కోరారు.

# గణపతికి ప్రత్యేక పూజలు చేసిన తహాశీల్దార్

**నెక్కొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
నెక్కొండ పట్టణ కేంద్రంలో గత 25 సంవత్సరాల నుండి యువత యూత్ ఆధ్వర్యంలో నెక్కొండలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని శుక్రవారం తహసీల్దార్ డీఎస్ వెంకన్న డిప్యూటి తహసీల్దార్ రాజ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయ సిబ బ్బంది, వీరితో పాటు చల్ల గోదాముల యజమాని చల్ల శ్రీనివాస్‌రెడ్డిలు వేర్వేరుగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 ంవత్సరాల నుండి శ్రమ కోర్చి ప్రతి యేటా అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రులు నిర్వహించడం అభినందనీయమని, ప్రతి యేటా మండల కేంద్రంలో జరిగే సంత రోజునే ఎంపిక చేసుకొని శ్రమకోర్చి మహా అన్నదానం చేయడం అభినందనీయమనా న్నరు. ఈ కార్యక్రమంలో యూత్ నిర్వాహకులు మోడెం సురేష్, శ్రీరంగం సంపత్, శ్రీపాల్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు పాల్గొన్నారు.



# మండపాల వద్ద అసాంఘీకం చేస్తే చర్యలు తప్పవు

## కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు



**కాటారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
వినాయక మండపాల వద్ద అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి సిఐ మాట్లాడారు. మండలపాల నిర్వాహణ, అన్‌లైన్ ప్రోసీజర్, మండపాల వద్ద పేకాట, మద్యం సేవించడం వంటివి చేయకూడదని అదేవిధంగా మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలని తెలిపారు. డిజేలు, అధిక ధ్వని శబ్దాలు వాడకూడదని నిమజ్జనం రోజు తీసుకోవాల్సి న జాగ్రత్తల పట్ల సిఐ రంజిత్ రావు గణేష్ మండపాల నిర్వహకులకు సూచించారు. ఎవరైనా నిబంధనలను ఉల్లఘించి ప్రవర్తించినట్లైతే చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసమావేశంలో కాటారం ఎస్ఐలు సిహెచ్ శ్రీనివాస్, దాసరి సుధాకర్, గణేష్ మండపాల నిర్వాహకులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల్లో చిరస్మరణీయుడు వైఎస్



**నల్లబెల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల చిరస్మరణీయుడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ భారత దేశంలోనే ప్రప్రథమంగా ఉమ్మడి ఆంధ్రప్రదేష్ రాష్ట్రంలోని అత్యధిక రైతు రుణమాఫి చేసిన మహనీయుడు వైఎస్ఆర్ అని పేద విద్యార్థుల పాలిటి విద్యాబాందవుడిగా ఫీజు రియంబర్స్ మెంట్ అమలుపరిచడంతో పాటు అనేక బీసీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాలయాలను నెలకొల్పాడని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్‌సింగ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏడాకుల సంపత్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, సుధాకర్, రాజ్‌కుమార్, రవీందర్, శేఖర్‌గౌడ్, రాంమూర్తి, తిరుపతి, వెంకన్న, రవీందర్, ప్రభాకర్, లింగయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 40వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

**నెక్కొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి కేసిఆర్ తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ వీఆర్ఏల జెఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మె శుక్రవారం నాటికి మండల కేంద్రంలో 40వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే పేస్కేలు జీవోను విడుదల చేసి పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాల పైబడి వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెఏసీ జిల్లా కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్, నెక్కొండ మండల జేఏసీ చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్లు ఇల్లుటూరి రవికుమార్, కన్వీనర్ మహ్మద్ సహాయ తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమానికి చెరగని చిరునామా వైఎస్సార్



**భూపాలపల్లి, సెప్టెంబర్02, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎనలేని సేవ చేశారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. దివంగత రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని వృద్దులు, అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ వైఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు జిల్లా స్థాయిలో చిరస్థాయిగా నిలిచాయని, ఏక కాలంలో రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను అమలు చేసి చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, కమలాకర్, తిరుపతి, శ్రీనివాస్, సంపత్, నవీన్, శ్రీదేవి, స్వప్న, మమత, స్వరూప, రవికుమార్, సుమన్ పాల్గొన్నారు.

## పోలీస్ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి




**భూపాలపల్లి, సెప్టెంబర్02, ప్రభాతవార్త**

ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో తెలంగాణ పోలీస్ ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు మెట్టు అనిల్‌కిరణ్, నేరేళ్ల జోసప్ మాట్లాడుతూ కానిస్టేబుల్ అర్హత పరీక్షల్లో 13 ప్రశ్నలు తప్పుగా రావటం జరిగిందని, ఆ ప్రశ్నలకు మార్కులు కల్పించి అభ్యర్ధులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల పవన్, పంగ దేవేందర్, సుద్దపెల్లి చందు, ప్రవీణ్, శ్రావన్, సందీప్ పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మె రైతులకు ఇబ్బందికరం

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

నిస్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గత 40 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగిన వీఆర్ఏలు సమ్మెల్యే ఉండడం వల్ల మండల ఆఫీస్‌కు వచ్చే రైతులు పాఠశాల విద్యార్థినిలు వ్యవసాయదారులు కూలీలు ఇతరులకు తీవ్రనష్టం వాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక చిన్న పనికి నెల రోజులపాటు చెప్పులు అరిగేలా తిరగాలినస వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .వీఆర్ఏల పేస్కేల్‌తో పాటు ఇతర డిమాండ్లను ప్రభుత్వం ఒప్పుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం వీఆర్ఏల సమ్మెను సకాలంలో ముగింపు చేయించాలని పలువురు డిమాండ్ చేశారు.



## మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడిగా బన్న రాజు నియామకం



**మామునూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ బొల్లికుంట గ్రామానికి చెందిన బన్న రాజును మాల మహానాడు 17వ డివిజన్ అద్యక్షులుగా నియమిస్తున్నట్లు గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు అంకేశ్వర్, రాంచందర్‌రావు నియామక పత్రం అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. అనంతరం బన్న రాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన మాల మహానాడు సంఘం కోసం కృషి చేసానతనని అలాగే ఈ నా ఎన్నికకు సహకరించిన మన్నె బాబురావుకు, బన్న సాంబయ్య, అనితకు పలువురికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ఖిలావరంగల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా టైలర్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు భద్రకాళి పరపతి సంఘం ఉపాధ్యక్షులు ఓడపల్లి వీరన్న తండ్రి ఓడపెల్లి రామస్వామి ఇటీవల అనారోగ్యంతో చనిపోగా శుక్రవారం ఆయన దశ దిన కర్మ కార్యక్రమం సందర్భంగా వారి కుటుంబ సభ్యులను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న, సంఘ కార్యవర్గ సభ్యులు వీరన్నను వారి కుటుంబ సభ్యులకు జిల్లా పార్టీ తరుపున సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకతి జ్యోతి బోస్, ఏసిరెడ్డి ప్రభాకర్, అశోక్ ఐలయ్యా, దేవేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి



**ఐనవోలు, సెప్టెంబర్02, ప్రభాతవార్త**

కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు సమ్మెట మహేందర్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి మహేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, జెట్టబోయిన కుమారస్వామి,సొసైటీ డైరెక్టర్ చిర ంజీవి, రఫీ, రాజు, భాస్కర్, రహీమ్, సాంబయ్య, ఎలీషా, సంపత్, హరీష్, శ్రీకాంత్, రాజేందర్, ప్రవీణ్, రిపీక, వినయ్, రంజిత్, అశోక్, చందు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్టుల జిల్లా కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా గడాల శ్రీనివాస్, మద్ది వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారు మార్నేని నర్సింహారావు, మద్దెర్ల రమేష్, జిల్లా అధ్యక్షులు ఉంగరాల సమ్మయ్య, ఉపాధ్యక్షులు పిన్ని రాము, గౌని విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి పద్మా మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామరాజు ప్రవీణ్, కోశాధికారి నల్లకుంట్ల కర్నాకర్, సహాయ కార్యదర్శులు గంగారపు సుధాకర్, పోతుల గోవర్ధన్, నీలకొండ రాజు, కార్యవర్గ సభ్యులు పత్తి ప్రభాకర్, బొబ్బ రాజశేఖర్, కమటం గణేష్, బండిశెట్టి వెంకటేష్, కొమ్ము దేవేందర్‌లు ఎన్నికయ్యారు.

## ఆపదలో ఉన్నవారికి సిఎం సహాయ నిధి



**చిన్నగూడూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో తన నివాసంలో ఎమ్మెల్యేబదావత్ సిరికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ యాకూబ్ పాషా, నాయకులు బదావత్ సురేష్, బదావత్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన వైఎస్



**సంగెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కీర్తిశేషులు డాక్టరన వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడిగా నిలిచారని, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అద్యక్షుడు మెట్టుపల్లి రమేష్ కొనియాడారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతిని పురస్కరించుకొని సంగెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి, వేడుకలను నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భగా మండల కేంద్రంలో పండ్లుం పంపిణీ చేశారు. ఈ సందర్భంగారమేష్ మాట్లాడుతూ మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవితాంతం తను నమ్ముకున్న కాంగ్రెస్ సిద్దాంతాన్ని త్రికరణ శుద్ధిగా పాటించి ప్రజల అభీష్టానుసారంగా పరిపాలన అందించి ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి పోయారన్నారు. వైఎస్ పాలనలో, బడుగు బలహీన వర్గాల నిరుపేదల నూతన సంక్షేమ పథకాల అమలుచేసి తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయ స్పందనలో చిరస్థాయిగా మరువలేని మహానేతగా నిలిచారని, ఆ మహానీయుని మరణవార్త వినగానే ఎన్నోగుండెలు ఆగిపోయాయన్నారు. వైఎస్ ఆశయసిద్ధి కోసం ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీని భూత్ స్థాయి నుంచి రాజదాని వరకు ఒక సైనికుడిలా పనిచేయాలని ఆయన అన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు వైఎస్ చేసిన సేవలను కంటతడి పెడుతూ ఘనంగా నివాలళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆగపాటి రాజు, ఏపీఆర్ మెట్టుపల్లి ఏలియా, పులి సాంబయ్య గుండేటి రాజు, శ్రీకర్, షకీల్, ప్రకాష్, రాజు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురు నాయకులు బీజేపీలో చేరిక

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపి నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి ఆధ్వర్యంలో చేరారు పలు పార్టీకి చెందిన నాయకులు బీజేపిలో చేరారు. వారిని చక్రవర్తి శాలువాలతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు. వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుకర్ గౌడ్ గోడిశాల వినయ్ గౌడ్ కొమ్మిడి శ్రావణ్ రెడ్డి గోడిశాల తిరుపతి గౌడ్ అంచనగిరి వెంకటరమణ కొత్తకొండ వంశీవర్ధన్ గోడిశాల అరవింద్ గౌడ్ భువనగిరి వెంకట్ భువనగిరి అనిల్ గోడిశాల సాంబరాజు, కార్తీక్ సంతోష్ బీజేపిలో చేరినట్లు వారు తెలిపారు.



# పేదోళ్ల పెన్నిధి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### - రెడ్యాల సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి

*మహబూబాబాద్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎంతోమందిపేదలను ఆదుకున్న గొప్ప వ్యక్తి అని రెడ్యాల సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గ్రామంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని నేడు రాష్ట్రంలో, కేంద్రంలో పాలిస్తున్న బిజెపి, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక ఉద్యమాలను అవలంభిస్తున్నాయని ఇలాంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని రానున్న రోజుల్లో ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివ కుమార్, నర్సింగ్ శ్రీనివాస్, కుడుముల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కే ంద్రంలో**

జిల్లా కేంద్రంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మార్కెట్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ జెడ్పీటీసి జిన్నారెడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు వెంకట్, భూక్యా రవికుమార్, బాలాజి, ఎస్కె. నజీర్, లతీఫ్, మహేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఐసికి నష్టం వాటిల్లే నిర్ణయం తీసుకుంటే సహించేది లేదు

### - వరంగల్ డివిజన్ కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్

*మహబూబాబాద్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ రంగ అనుబంధ సంస్థగా గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమంది పేద కుటుంబాలలో పాలసీల ద్వారా వెలుగు నింపుతున్న జీవిత భీమా (ఎల్ఐసి) సంస్థను నష్టాలలో నెట్టడం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, లియాఫి 1964 వరంగల్ డివిజన్ కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం ముందు గత రెండు రోజుల నుండి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. దానిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల హక్కులకు భంగం కల్పించే విధంగా యజమాన్యం ప్రవర్తిస్తుందని ఏజెంట్లు, పాలసీ దారుల సమస్యలపై స్పందించకపోవడం వలన ఈ నెల 1 నుండి నవంబర్ 30 వరకు సమస్యల పరిష్కారంపై రోజుకో విధంగా నిరసన తెలపడం జరుగుతుందన్నారు. పాలసీదారులకు కేంద్ర ప్రభుత్వం జిఎస్టీని తొలగించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు బానోత్ రాంచంద్రు, ప్రధాన కార్యదర్శి పాశం రమేష్, కోశాధికారి సురేందర్, కొండాబత్తులు ఈశ్వర్ కుమార్, ముత్యం వెంకటేశ్వర్లు, చీకటి రామ్మూర్తి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ చారి, శ్రీరాములు, కృష్ణమూర్తి, నర్సింహారావు, ఎస్కె. మదార్, బుర్రా శ్రీరాములు, జి. అశోక్ రెడ్డి, నయిం, వీరన్న, ఐలయ్య, పాల్గొన్నారు.



## వైద్యారోగ్య శాఖమంత్రి హరీష్‌రావు రాజీనామా చేయాలి

*మరిపెడ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:*

ఇబ్రహీంపట్నం ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి హరీష్‌రావు తన పదవికి రాజీనామా చేయాలని బిఎస్పీ జిల్లా కార్యదర్శి అయినాల పర్శురాములు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు బిఎస్పీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ ప్రభుత్వ వివక్ష, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతిచెందడం బాధాకరమన్నారు. అమాయకపు పేద ప్రజలు మృతి చెందడం ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనన్నారు. పేదలకు వైద్యం చేయవలసిన సిబ్బంది సరైన సమయంలో ఆదుకొనకపోవడంతో వారి వివక్షతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. పేద ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి యాభై లక్షల నష్టపరిహారం చెల్లించి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, రవికుమార్, నాగయ్య, లోకేష్, రాజు నాయక్, నవీన్, సామిల్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆలోచన చేయాలి

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:*

సమాజంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ఆలోచన చేసి ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దాలని గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ కిషన్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పత్తిపాక గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యాబోధన బోధించడం జరుగుతుందని ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన అనేక సౌకర్యాలను విద్యార్థులకు కల్పించడం జరుగుతుందన్నారు. అందుకు తల్లిదండ్రులు పూర్తిగా సహకరించి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ పి. వెంకటయ్య, ఉపాధ్యాయులుదేవుల, కీమా, జవహర్‌లాల్, భావ్‌సింగ్, బద్వాజీ, రవీందర్, రమేష్, తదితరులు ఉన్నారు.



## పేద విద్యార్థులకు దాతల సహకారం అవసరం

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:*

ఎంతోమంది పేద విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదురొ్కంటున్నారని అలాంటి వారిని గుర్తించి దాతలు ముందుకు వచ్చి సహాయసహకారాలు అందించాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లాడ శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెరుమాండ్ల శేషయ్య, ఎల్లమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకట్, విజయ్, జనార్ధన్‌లు దుస్తులతో



పాటు విద్యార్థులకు కావాల్సిన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్‌కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, సొసైటీ కమిటీ సభ్యులు బూర్ల ప్రభాకర్, వీరు నాయక్, హేల్యా నాయక్, అరుణ, ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### - వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:*

గతంలో రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్



డిమాండ్‌చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపాన సమస్యల పరిష్కారం కోసం గత నెల రోజులుగా వీఆర్ఏలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిసా్తమనిఉద్యోగ భద్రత కల్పిస్తామని అనేక హామీలిచ్చి విస్మరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనియెడల వీఆర్ఏలతో కలిసి దశల వారీగా ఉద్యమాలు చేపడతామన్నారు. అనంతరం వీఆర్ఏలకు తనవంతుగా ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు, పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాల నుండి జిల్లాలోని పెదవంగర మండలంలో వివిధ పత్రికలలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని జర్నలిస్టుల సంఘం నాయకులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కె. శశాంకకు జర్నలిస్టులు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి, అధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక భూమిక జర్నలిస్టులు పోషిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి ఇంటి స్థలాలతో పాటు అక్రిడేషన్ కార్డు రానివారికి రెండో విడతలో అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బద్రయ్య చారి, ఉపాధ్యక్షులు సదానందం, ప్రధాన కార్యదర్శి బాలాజి నాయక్, కోశాధికారి వేణు, కార్యవర్గ సభ్యులుమధు, నవీన్, అయిలయ్య, యాకన్న, రాజు, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## పర్వతగిరి మండల కేంద్రంలో ఘనంగా వైఎస్ వర్ధంతి




**పర్వతగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీణ వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిటి పెన్నిధి స్వర్గీయ డా.వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి వేడుకలు పర్వతగిరి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ రోజు మండల కాంగ్రెస్ కాంగ్రెస్‌పార్టీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌సెంటర్ వద్ద రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, యూత్ కాంగ్రెస్‌జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పిన్నింటి అనిల్‌రావు, పర్వతగిరి ఎంపిటిసి బోట్ల మహేంద్ర, కల్లెడ సొసైటి డైరెక్టర్ జూలపల్లి గంగాధర్‌రావు, యాకు, కుసం రామచందర్, నారుకుడు రవీందర్, ఉడుతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిషేదిత గుట్కా ప్యాకెట్లు పట్టివేత



**పర్వతగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

నిషేదిత గుట్కా, ప్యాకెట్లు అమ్ముతున్న నిందితులను అరెస్టు చేసిన సంఘటన పర్వతగిరిలో చోటు చేసుకుంది. పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన మహ్మద్ ఇబ్రహీం అనే వ్యక్తి ఒక లక్ష ఐదు వేల250 విలువ గల గుట్కా ప్యాకెట్లను మారకం చేస్తుండగా పోలీసులు అరెస్ట్ చేసినట్టు సిఐ శ్రీనివాస్ తెలిపారు.

## నిరుపేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

**గార్ల, సెప్టెంబర్2 ప్రభాతవార్త:**

మానవతా విలువలకు కట్టుబడి బడుగు బలహీన వర్గాల, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహనేత మాజి ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి అని ఇల్లందు నియోజకవర్గ వైఎస్సార్ టిపి ఇన్‌చార్జి బాణోత్ సుజాత మంగిలాల్, మండల కాంగ్రెస్ నాయకురాలు, స్త్రీశక్తి జాతీయ అవార్డుగ్రహిత శంషాద్‌బేగం అన్నారు. వైఎస్సార్ 13వ వర్ధంతిని పురష్కరించుకొని శుక్రవారం వైఎస్ఆర్ టిపి ఆద్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి సుజాత, కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో సీతంపేట గ్రామంలోని వైస్సార్ విగ్రహానికి శంషాద్‌బేగం వేర్వేరు కార్యక్రమాల్లో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం వైఎస్సార్ టిపి ఆద్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణి చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు నిరుపేదల కోసం అహర్నిషలు శ్రమించి అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి, రైతులకు ఏకదాటిగా రుణమాపి ప్రకటించి అభ్యున్నతికి కృషి చేసిన రైతుబాంధవుడు, ఆరోగ్యప్రధాత, పేదప్రజల పెన్నిదిని అన్నారు. ఆనాడే పేదవాడి సొంతింటి కలనెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని, ఆయన ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు పునరంకితం కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌టిపి, కాంగ్రెస్‌పార్టి నాయకులు మాళోత్ భాను నాయక్, పాపానాయక్, బంటు, బాలాజీ, బి.కాంతారావు, నాగరాజు, నరేష్, శ్రీను, బాణోత్ వీర్య, భూక్య సర్వేష్, భాస్కర్, వీరన్న, శివాజీ, జాని, ముషారఫ్, తదితరులున్నారు.



## నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి



**గార్ల, సెప్టెంబర్2 ప్రభాతవార్త:**

మండపాల వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలను భకి_శ్రద్దలతో ప్రశాంత వాతావరణం నిర్వహించుకోవాలని, గణపతి విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్‌వారితో సహకరించాలని ఎస్సై బాణోత్ వెంకన్న అన్నారు. మండల పరిధిలో ఏర్పాటు చేసిన గణపతి మండపాల కమిటి సభ్యులతో శుక్రవారం స్థానిక ఏవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో అవగాహన సమావేశం నిర్వహించి పలు సూచనలు, పాటించాల్సిన నిబంధనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిష్టించుకున్న మండపాల వద్ద ఉత్సవాల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని, విద్యుత్‌శాఖ నుండి విద్యుత్ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని, డిజెసౌండ్‌సిస్టంకు అనుమతి లేదని మైక్ అనుమతి తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆక్రమంలో లడ్డుపాటలను తమ మండపాలవద్దనే నిర్వహించుకోవాలని ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని, లేని యెడలా నిబంధనలు అతిక్రమిస్తే చట్టరిత్యచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక పాఖాల యేటి ఒడ్డున నిమజ్జన సమయంలో గజీతగాళ్ళు, క్రేన్ సదుపాయం ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ అజ్మిర బన్సిలాల్ అన్నారు. ఈకార్యక్రమంలో మేజర్ సర్పంచ్ అజ్మిర బన్సిలాల్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, తహాశీల్దార్ ఈ.రాము, ఎంపిడిఓ రవీందర్, డిప్యూటి తహాశీల్దార్ వీరన్న, పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, ఆయా ఉత్సవ కమిటి సభ్యులు, తదితరులున్నారు.

## మద్యం దుకాణాలలో చోరి

**గార్ల, సెప్టెంబర్2 ప్రభాతవార్త:**

మండల పరిధి గోపాలపురం గ్రామశివారులో ఉన్న రెండు మద్యం దుకాణాలలో గుర్తుతెలియని దొంగలు చొరబడి చోరిచేసి సంఘటన గురువారం రాత్రి జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం శివారు, పినిరెడ్డిగూడెం క్రాస్ రోడ్ నందు మద్యం, కూల్‌డ్రింక్స్ అమ్ముకుంటు జీవనం గడుపుతున్నామని, రోజులాగే శుక్రవారం షాపుతెరవాలని ఉదయం షాపువద్దకు వచ్చి చూడగానే వెనుకభాగం తలుపులు పగులగొట్టి ఉండటాన్ని గమనించి పోలీస్‌లకు సమాచారం అందించినట్లు తెలిపారు. షాపులో ఉన్న 30వేల విలువ చేసే మద్యం, కూల్‌డ్రింక్స్ దొంగలించినట్లు, మరోషాపులో కౌంటర్‌లో 4వేలు నగదు, 15వేలు విలువ చేసే మద్యం సిసాలు చోరికి పాల్పడినట్లు, ఈవిషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. గతనెల18న మండల పరిధి మర్రిగూడెంలో వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన 12లక్షల విలువైన అభరణాల చోరి మరవక ముందే రెండు షాపులలో దొంగతనం జరగడం వరుస దొంగతనాలతో ప్రజలు భయాదోళనలకు గురిఅవుతన్నారు. జరిగిన దొంగతనాలు గ్రామశివారులోనే జరుగుతుండటం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

## ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం

**మరిపెడ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ కేంద్రంలోని మండల పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వినాయకుని మండపాల వద్ద ఘనంగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి టెంకాయలు కొట్టి తీర్థప్రసాదాలు సమర్పించారు. అనంతరం మరిపెడ సిఐ సాగర్ దంపతులకు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు బి. శ్రీనివాస్, కె. లింగయ్య, సందీప్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, వీరస్వామి, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఘనంగా హీరో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రాయపర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

సీనీ హీరో పవర్ స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ఫ్యాన్స్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల రఘుపతి, గజ్జెల వంశీకృష్ణ, సంతోష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి బూస్టర్ డోస్ టీకాను వేయించుకోవాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

కరోనా మహమ్మారిని అరికట్టడంతో పాటు ఆ మహమ్మారి నుండి రక్షణ పొందేందుకు ప్రతి వ్యక్తి తప్పనిసరిగా ప్రభుత్వం ఉచితంగా అందించే బూస్టర్ టీకా డోస్‌ను వేయించుకోవాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ సుచించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో శుక్రవారం బూస్టర్ డోస్ టీకా శిబిరాన్ని స్థానిక వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి వ్యక్తి సద్వినియోగ పర్చుకొని బూస్టర్ డోస్ టీకాను వేసుకొని విజయవంతం చేయాలని ధర్మేందర్ పేర్కొన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి నుండి పూర్తిగా ఆరోగ్య వంతులుగా ఉండాలంటే బూస్టర్ డోస్ తప్పనిసరి అని ఆయన సూచించారు. ప్రతి వ్యక్తి మాస్క్ ధరించి బయటికి వెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, జ్యోష్నరెడ్డి, ప్రియ దర్శిని, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు తదితరులు పాల్గొని బూస్టర్ డోస్ టీకాను వేయించుకున్నారు.

## సురవైన్స్ ముందు ఆందోళనకు దిగిన కల్లుగీత కార్మికులు

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలలోని తహశీల్దార్ కార్యాలయం దగ్గరున్న గ్రానైట్ ఫ్యాక్టరీ ఆవరణలో బెల్ట్‌షాపులు మద్యం నిర్వహిస్తున్నందున బాటసారులకు కళ్ళుగీత కార్మికులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్నందున సరఫరా నిలిపివేయాలని గీత కార్మికులు వ్యవసాయ కూలీలు సురవైన్స్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భగా బుర్రా వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమల శబ్దాలతో వినికిడి పోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతూ అలాగే మద్యం విక్రయిస్తుండడం వల్ల గీత కార్మికుల ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తు మళ్లీ ఏరియాలో మద్యం విక్రయించిన వైన్స్ నుంచి సరఫరా చేసిన పెద్ద ఎత్తున రాస్తారోకోలు చేస్తామని గౌడ సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బుర్ర వీరస్వామి గౌడ్, గోడిశాల రవి గౌడ్, గోడిశాల కుమారస్వామి గౌడ్, గోడిశాల రాజయ్య, గోడిశాల సుమన్ గౌడ్, గోడిశాల సుమన్ గౌడ్, కొత్తకొండ కుమార్ గౌడ్, శ్రీపతి భిక్షపతి గౌడ్, గోడిశాల రాజ్‌కుమార్ గౌడ్, గోడిశాల కుమార్ గౌడ్, చిట్టి గౌడ్, విక్రమ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.



# వీఆర్ఏలపై కనికరం లేని ప్రభుత్వం

## ఎమ్మెల్యే సీతక్క ఆగ్రహం

*గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

సిఎం ఇచ్చిన హామీలను జిఒల రూపంలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 40 రోజులుగా సమ్మె చేస్తున్న విఆర్ఎల పట్ల రా ష్ట్ర ప్రభుత్వం, సిఎం కెసిఆర్ ఎంతమా త్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారని ఏఐసిసి నాయకురాలు, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. గూడూరులోని తహసీల్ కార్యాలయం ముందు విఆర్ఎలు కొనసాగిస్తున్న దీక్షా శిబిరాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె శుక్రవారం సందర్శించారు. దీక్షలు చేపట్టిన విఆర్ఎలకు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో దశాబ్దాల కాలంగా వెట్టి చాకిరీ చేస్తున్న ఉద్యోగుల గురించి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. విఆర్ఎలకు పేస్కేలు వర్తింపజేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన సిఎం ఆ దిశగా చర్యలు చేపట్టకపోగా తమ డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న విఆర్ఎల దుస్థితిపై స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విఆర్ఎలతో చర్చలు జరిపి ఈనెల 6 నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల ప్రారంభం లోపు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. అలా జరగని తీరుకు రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎలు అసెంబ్లీని ముట్టడిస్తారని, ప్రతిపక్షాలు వారికి అండగా నిలబడి పోరాడుతాయని, విఆర్ఎల సమస్యలపై అసెంబ్లీలో తన గళం కూడా వినిపిస్తానని సీతక్క తెలిపారు. ఈ సందర్భంగా విఆర్ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ జంకీలాల్ ఎమ్మెల్యే సీతక్కకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో గూడూరు బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామితో పాటు పలువురు ఆపార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గూడూరులో వైఎస్సార్ వర్ధంతి

*గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్య ్యంలో శుక్రవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ రా ష్ట్రానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళాకాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాధ, పార్టీ బ్లాక్, మండల అధ్యక్షులు రమేష్‌నాయక్, కత్తి స్వామి, శ్రీపాల్‌రెడ్డి, యాకుబ్‌పాషా, వేం వాసుదేవరెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్, చంటి స్వామి, శివరాత్రి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రంలో....**

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కేసముద్రం మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ నాయకులు చిరగాని సారయ్య, ఆయూబ్‌ఖాన్, సత్యానందం, పోలేపాక నాగరాజు, కూరెల్లి సతీష్, సామ సుధాకర్‌రెడ్డి, పోతుల రవి, కొనకటి మహేందర్, జన్ను కట్టయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్న రాష్ట్రం

*కేసముద్రం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణా రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఆయన శుక్రవారం పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఎమ్మెల్యే తన పర్యటనలో భాగంగా స్థానిక టిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. మండలంలోని కల్వల గ్రామానికి చెందిన పురుషోత్తం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మోడెం రవీందర్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

## -పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే, స్థానిక కార్పోరేటర్

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 24వ డివిజన్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పోరేటర్ ఆకుతోట రామ తేజస్వీని శిరీష్ పాల్గొని శ్రీ సాయియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ భక్తులకు వడ్డించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్దలతో సంతోషంగా ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ అన్ని దానాల్లోకెళ్ల అన్నదానం ఎంతో గొప్పదని ప్రతి ఒక్కరు మహాఅన్నదాన కార్యక్రమాల నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ముఖ్య నాయకులు ,యువజన సంఘం, డివిజన్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 20వ డివిజన్‌లో మహాఅన్నదాన కార్యక్రమం

## -పాల్గొన్న నగర మేయర్, స్థానిక కార్పోరేటర్

*కాశిబుగ్గ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బల్దియా పరిధిలోని 20వ డివిజన్ కాశిబుగ్గ తిలక్ రోడ్డులో పోతన యూత్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో గణనాథుని వద్ద పెండెం పద్మ సాంబయ్య మామిడాల మాధవి సురేందర్ వీరు ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక డివిజన్ కార్పోరేటర్ గుండేటి నరేందర్. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ బయ్యాస్వామి, టీఆర్ఎస్ నాయకులు అకేన వెంకటేశ్వర్లు, గంజి సాంబయ్య, మార్గం ఎల్లయ్య, కుసుమ నరేష్ దూపం కార్తీక్, దూపం నరేష్, అరకాల నాగరాజు, నరేష్ శ్రీధర్ నాగుల రాజు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణికి పోతన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల మొక్క ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు.






# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గోపి

*కేసముద్రం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*



మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన చందా గోపి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకమయ్యారు. ఈమేరకు హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకత్వం ఆయనకు నియామకపత్రం అందజేసారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రాష్ట్ర కమిటీలో ఇద్దరికి అవకాశం లభించిందన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన సంఘ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# 5న దుబ్బు మోత.. కొమ్ము కూత రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

*ధర్మసాగర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

ఈ నెల 5న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో



నిర్వహించనున్న దుబ్బుల వృత్తికళాకారుల సంఘం దుబ్బు మోత కొమ్ముకూత రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనుగిరి దుర్గయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో దాదాపు 6వేల కుటుంబాలు దుబ్బుల కళను నమ్ముకుని బతుకుతున్నాయని, తమకు తగిన గుర్తింపు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 5న నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు బోగిరి సదానందం, రాష్ట్ర సలహాదారు సమ్మయ్య, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 28వ డివిజన్‌లో మహాఅన్నదాన కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్‌లో సంతోషిమాత కాలనీవాసులు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహాఅన్నదాన కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ గందె కల్పన నవీన్ పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, బాగల్ కళ్యాణ్, శంకర్ సింగ్, డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనగా, ఈ మహాఅన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక మహిళలుకార్పోరేటర్ గందె కల్పన నవీన్‌కు ఆత్మీయతతో శాలువా కప్పి సత్కరించారు.



# ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సీఎం



**- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*తొర్రూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:* దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆసరా ఫెన్షన్లను మంజూరి చేసిన తెలంగాణ అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రైటప్: మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ పాంశాలలో కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో 50 లక్షల మందికి ఏడాదికి 1200 కోట్ల రూపాయలకు పైగా పెన్షన్ల రూపంలో ఖర్చు చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు వృద్ధులకు కేవలం 200 రూపాయలతో సరిపెట్టి వారిని విస్మరించాయన్నారు. వృద్ధులకు, వితంతువులకు 2,016/-, దివ్యాంగులకు 3,016/- అందచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు, తాజాగా డయాలసిస్ పేషంట్లకు కూడా పెన్షన్లు అంద చేస్తున్నామన్నారు. మానిఫెస్టోలో లేని ఎన్నో పథకాలను అమలు చేస్తున్న మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. అనంతరం తొర్రూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైకుంఠ రథాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంచంద్రయ్య, కషనర్ గుండె బాబు, జెడ్పీటీసి ఫ్లోర్‌లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఆర్డీవో రమేష్, తహశీల్దార్ రాఘవరెడ్డి, నాయకులు కర్ణె సోమయ్య, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతా రాములు, కౌన్సిలర్లు, శంకర్, శేఖర్ పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యత

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:* ట్రాఫిక్ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు వాహనాలు నడపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి అన్నారు. శుక్రవారం ట్రాఫిక్ సంబంధ విషయాలపై అవగాహన ర్యాలీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, వరంగల్- కార్యదర్శి జి.ఉపేందర్‌రావు అధ్యక్షతన నిర్వహించగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని,సీటు బెల్ట్ ధరించడం, హెల్మెట్ ధరించడం,మద్యం సేవించి వాహనాలు నడపటం ట్రిబుల్ డ్రైవింగ్ వంటి వాటి ద్వారా అనర్థాలు కొనితెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లాల కోర్టు న్యాయమూర్తులు, పోలీసులు ఉన్నతాధికారులు వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలుకుర్తి ఆనంద మోహన్, జనరల్ సెక్రటరి గునిగంటి శ్రీనివాస్‌గౌడ్, పబ్లిక్ ప్రాజిక్యూటర్ డిప్యూటి డైరెక్టర్ సత్యనారాయణ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



**- వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:* జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు అవసరమైన కనీస వసతులను కల్పించాలిన జిల్లా కలెక్టర్ కె. శశాంక వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆసుపత్రిని సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చేపడుతున్న పనులు జాప్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తూ శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉమామహేశ్వర్, విద్యా సాగర్, నరేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్లు శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ లకావత్ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కె. శశాంక, అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ 2004 జనవరి నాటి నుండి డిసెంబర్ 31 వరకు జన్మించిన పిల్లల వివరాలను స్థానిక గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల నుండి సేకరించి వారిని నూతన ఓటరుగా నమోదు చేయాలని, గత సంవత్సర కాలంలో మరణించిన వారి వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రమేష్, కొమురయ్య, నోడల్ అధికారి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆసరాగా ఆసరా ఫించన్లు

**- ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**

*డోర్నకల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:* ఎంతోమంది ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా ఉంటూ ఆసరా పథకం ద్వారా ఫించన్లను మంజూరు చేయడం జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ఆసరా పథకం ద్వారా మంజూరైన ఫించన్లను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంత



అభివృద్ధికి తన వంతుగా అందరి సహకారంతో కృషి చేయడం జరుగుతుందని రానున్న రోజుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను కూడా పూర్తి చేయడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి పొలిశెట్టి కమల రామనాధం, ఎంపిపి డిఎస్ బాలునాయక్, మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, సొసైటీ చైర్మన్ కొండపల్లి సీతారాములు, తహశీల్దార్ వివేక్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నున్నా రమణ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఓటుహక్కు కల్పించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*



జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య అదనపు కలెక్టర్ వై.వి గణేష్ లతో కలిసి పాల్గొన్నారు. వీడియో సమావేశం అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య జిల్లా అధికారులతో మాట్లాడుతూ స్వశక్తి మహిళా సంఘాలతో సమావేశాలను ప్రణాళిక బద్దంగా నిర్వహించి ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో రమాదేవి, డీపీఆర్వో మహమ్మద్ రఫీక్, డీఎల్‌పీఓ దేవరాజ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఈడిఎం దేవేందర్, ఎలక్షన్ సెల్ డిటి విజయ్ పాల్గొన్నారు.

## పోషణమాసం విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*



పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1నుంచి 31వరకు చేపడుతున్న పోషణ మాస కార్యక్రమం పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 26వేల మంది పిల్లల్లో 24వేల మంది ఆరోగ్యాన్ని పరిశీలించడం జరిగిందని, అందులో 22,300మంది ఆరోగ్యవంతంగా ఉండగా కేవలం 1400మంది మాత్రమే ఎనిమియా తక్కువగా ఉందని, 360మంది పిల్లలను ప్రత్యేకంగా తీసుకోవాలని రెండునెలల్లో ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రధానంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఎంపీడీవోలతో సమన్వయం పెంచుకోవాలని మండల సమాఖ్య సహకారం తీసుకోవాలని సీడీపీవోలతో సమావేశాలు నిర్వహించి పోషణ మాసంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆహారం తీసుకునే సమయాలను సూచించాల్సిందిగా తెలియచేశారు. పోషణతోపాటు విద్య, పొదుపు, సాంప్రదాయ ఆహారపు అలవాట్లు, తల్లిపాల విశిష్టత వంటివి తెలియచేయాలన్నారు. అనంతరం పిల్లల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషిచేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీసీఈవో విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి పెంపునకు ఉద్యోగులు సహకరించాలి: సింగరేణి జీఎం

*భూపాలపల్లి, సెప్టెంబర్02, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి పెంపునకు ఉద్యోగులు సహకరించాలని సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు కోరారు. స్థానిక జీఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు నెలలో భూపాలపల్లి ఏరియా గనులలో 3.19 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి ఉండగా 1.90 శాతం ఉత్పత్తి చేయటం జరిగిందన్నారు. అదే విధంగా బొగ్గు రవాణా లక్ష్యం 3.19 లక్షల టన్నులు కాగా 1.97 లక్షల టన్నులు చేసి 62 శాతం నమోదు చేశామన్నారు. రోజువారి బొగ్గు ఉత్పత్తి 6106 టన్నులకు గాను రవాణ 6049 టన్నులు చేశామని వెల్లడించారు. గత నెలలో కేటికే 1లో 26 వేల టన్నులకు గాను 19794, కేటికే 5లో 33 వేలకు గాను 17527, కేటికే 6లో 20 వేలకు గాను 10,982, కేటికే 8లో 40 వేలకు గాను 14516 టన్నులు ఉత్పత్తి చేయగా అండర్ గ్రౌండ్ గనులలో 1,19,000 టన్నులకు గాను 62819 ఉత్పత్తి చేశామని, కేటికే ఓసీపీ 2లో 75,000 టన్నులకు గాను 74,025, కేటికే ఓసీపీ 3లో 1,25,000కు గాను 52,440 టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. సెప్టెంబర్ మాసంలో ఏరియా సాధించుటకు ఉద్యోగులు సమయపాలన పాటించి లక్ష్యంను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఎస్‌డిఎల్ పని గంటలను పెంచటానికి కృషి చేయాలని, గైర్హాజర్ శాతంను తగ్గించాలని, అధికారులు, కార్మికులు తప్పనిసరిగా వర్కింగ్ పర్మిషన్ వంటి నియమ నిభందనలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరించాలన్నారు. సమావేశంలో ఎస్ఓటుజిఎం విజయ ప్రసాద్, ఏజిఎం జోతి, అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం పాల్గొన్నారు.